

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 146 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 2 అక్టోబర్ 2025 | వెల : 4/-

పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు

విజయదశమి శుభాకాంక్షలు

నేడు విజయదశమి సందర్భంగా పత్రిక కార్యాలయానికి సెలవు. కావున రేపు (శుక్రవారం) పత్రిక వెలువడదు. పునర్దర్శనం శనివారం.

# స్థానిక సమరానికి పార్టీలు రెడీ



గ్రామాల్లో రాజకీయాలు వేడెక్కాయి.

పల్లెల్లో పట్టు సాధించుకునేందుకు రాజకీయ పార్టీలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి.

మెజార్టీ సీట్లు సాధించుకోవడమే లక్ష్యంగా ఎత్తుగడలతో ముందుకు సాగనున్నాయి

మొదటగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, ఆ తర్వాత సర్పంచ్ ఎన్నికలు జరగనుండటంతో నెలన్నర పాటు గ్రామాల్లో ఎన్నికల వాతావరణం కనిపించనుంది

ఆ తర్వాత మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు కూడా నిర్వహించే అవకాశం

హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యుల్ విడుదల చేయడంతో గ్రామాల్లో రాజకీయాలు వేడె క్కాయి. పల్లెల్లో పట్టు సాధించుకునేందుకు రాజకీయ పార్టీలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. మెజార్టీ సీట్లు సాధించుకోవడమే లక్ష్యంగా ఎత్తుగడలతో ముందుకు

- మిగతా3లో



కేసీఆర్‌కు రైతుకు ఉన్నది పేగు బంధం..

## కాంగ్రెస్‌కు ఉన్నది కేవలం ఓటు బంధం

- రైతును రాజును చేయాలన్న కేసీఆర్ సంకల్పానికి, చేసిన నిర్విరామ కృషికి వచ్చిన ఫలితం
- కేసీఆర్‌కు రైతుకు ఉన్నది పేగు బంధం, ఆత్మ బంధం అయితే.. కాంగ్రెస్‌కు ఉన్నది కేవలం ఓటు బంధం మాత్రమే
- '2014లో 1347 రైతు ఆత్మహత్యలు నమోదు కాగా, 2023 నాటికి 56కి తగ్గుదల
- 2014లో రైతు ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉన్న తెలంగాణ నేడు 14 వ స్థానికి పరిమితం



## మావోయిస్టుల కుట్ర భగ్నం భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం

- కౌరగుట్ట అడవుల్లో కోబ్రా 208 బెటాలియన్ ఇటీలి కాలంలో ముమ్మరంగా మావోయిస్టుల కోసం గాలిస్తోంది
- మావోయిస్టులు పెద్ద మొత్తంలో దాచిపెట్టిన పేలుడు పదార్థాలను, రోజువారీ ఉపయోగించే వస్తువుల డంప్‌ను బెటాలియన్ స్వాధీనం

## ఈ యుగంలో జాతీయ చైతన్య సద్గుణ అవతారం సంఘ్

- ప్రత్యేకంగా రూపొందించిన స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను విడుదల
- దేశ ప్రజలకు శుభాకాంక్షలు..
- విజయ దశమి అనే గొప్ప పండగను జరుపుకోబోతున్నాం
- ఈ ఏడాది విజయ దశమి నుంచి 2026 విజయదశమి వరకు సంఘ్ శతాబ్ది జరుపుతుంది
- సంఘ్ శతాబ్ది ఉత్సవాలను వీక్షించే అదృష్టం మాకు కలిగింది



## మాదంతా ఖాకీ బుక్.. పింక్ బుక్ తెలీదు

- తన మొదటి ఛాలెంజ్ లోకల్ బాడీ ఎన్నికలు
- శాంతియుతంగా ఎన్నికలు పూర్తి చేయడానికి సన్నద్ధం అవుతున్నాం
- పోలీస్ శాఖలో 17,000 ఖాళీలు ఉన్నాయి
- ఆ నియామకాలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటాం
- బేసిక్ పోలీసింగ్‌తో సాంకేతికతను ఉపయోగించుకుని మరింత సమర్థవంతంగా పని చేస్తాం

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా శివధర్ రెడ్డి ఈరోజు (బుధవారం) బాధ్యతలు చేపట్టారు. పండితుల వేద మంత్రాల నడుమ డీజీపీగా శివధర్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. డీజీపీగా నియమించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఏ లక్ష్యంతో తనను నియమించారో అందుకు అనుగుణంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. తన మొదటి ఛాలెంజ్ లోకల్ బాడీ ఎన్నికలని తెలిపారు. శాంతియుతంగా ఎన్నికలు పూర్తి చేయడానికి సన్నద్ధం అవుతున్నామని చెప్పారు. పోలీస్ శాఖలో 17,000

- మిగతా3లో






## కరూర్ తొక్కిసలాట.. టీవీకే అధినేత విజయ్ కీలక నిర్ణయం

- ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల పర్యటనను రద్దు చేస్తున్నట్లు ప్రకటన
- టీవీకే పార్టీ రాష్ట్రవ్యాప్త ఎన్నికల ప్రచారాన్ని రెండు వారాల పాటు నిలిపివేస్తున్నట్లు నిర్ణయం
- అసెంబ్లీ ఎన్నికలపై పార్టీ భవిష్యత్ కార్యచరణకు సంబంధించిన వివరాలను త్వరలో ప్రకటిస్తాం'

# గెలుపే లక్ష్యం

## వ్యూహం మార్చిన కమలదళం..!


- హైదరాబాద్ పరిధిలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం బై పోల్ కోసం అన్ని రాజకీయ పార్టీల కుస్తీ పడుతున్నాయి
- కాషాయం పార్టీ సైతం కసరత్తు స్పీడప్ చేసింది
- ఇప్పటికే కమిటీలు వేసి కాలనీల్లో బూత్ మీటింగ్స్ నడిపిస్తోంది
- మానిటరింగ్ కమిటీతో పార్టీ చీఫ్ రాంచందర్ రావు ప్రత్యేక సమావేశం
- ప్రస్తుతం ప్రచార వ్యూహాలు, టికెట్ రేసులో ఉన్నవారి పేర్లపై చర్చించినట్లు తెలుస్తోంది



హైదరాబాద్

హైదరాబాద్ పరిధిలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం బై పోల్ కోసం అన్ని రాజకీయ పార్టీల కుస్తీ పడుతున్నాయి. కాషాయం పార్టీ సైతం కసరత్తు స్పీడప్ చేసింది. ఇప్పటికే కమిటీలు వేసి కాలనీల్లో బూత్ మీటింగ్స్ నడిపిస్తోంది. మానిటరింగ్ కమిటీతో పార్టీ చీఫ్ రాంచందర్ రావు ప్రత్యేక సమావేశం నిర్వహించి.. ప్రస్తుతం ప్రచార వ్యూహాలు, టికెట్ రేసులో ఉన్నవారి పేర్లపై చర్చించినట్లు తెలుస్తోంది. ఇంతకీ బీజేపీ లేటెస్ట్ జూబ్లీహిల్స్ రూట్ మ్యాప్ ఎంటో తెలుసుకుందాం. గ్రేటర్ హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక కోసం భారతీయ జనతా పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది. పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు, ఎమ్మెల్యే పాయల్ శంకర్, గరికపాటి మోహన్ రావు, చింతల రామచంద్రా రెడ్డి, గౌతంరావులతో బై పోల్ కి మానిటరింగ్ కమిటీ వేసింది అధిష్టానం.

- మిగతా3లో



## డబ్బు, ఆహారం ఇస్తాం కోర్కెలు తీర్చండి

- గాజాలో యుద్ధం మాటున చీకటి కోణం
- లైంగిక దోపిడీకి గురవుతున్న మహిళలు
- ఓ వైపు బాంబుల మోత.. మరోవైపు ఆకలి కేకలు
- యుద్ధం మాటున ఎన్నో ఆకృత్యాలు, అఘాయిత్యాలు

## జూబ్లీహిల్స్ అభ్యర్థి ఎంపిక.. నివేదిక ఇవ్వాలని మంత్రులకు సీఎం సూచన

నివేదికలో అభ్యర్థుల పేర్లు, వివరాలు ఉండాలి



# ఈ యుగంలో జాతీయ చైతన్య సద్గుణ అవతారం సంఘ్

న్యూఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో బుధవారం జరిగిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా రూపొందించిన స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది విజయ దశమి నుంచి 2026 విజయదశమి వరకు సంఘ్ శతాబ్దిని జరుపుంటుందని.. సంస్థ శతాబ్ది ఉత్సవాలను వీక్షించే అదృష్టం మాకు కలిగిందన్నారు. ఈ సందర్భంగా ఆర్‌ఎస్‌ఎస్ స్వచ్ఛంద సేవలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆర్‌ఎస్ వ్యవస్థాపకుడు కేశవ్ బలీరామ్ హెడ్గేవార్‌కు నివాళు లర్పించారు. విజయదశమి సందర్భంగా దేశ ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు. రేపు విజయ దశమి అనే గొప్ప పండగను జరుపుకోబోతున్నామని.. అన్యాయంపై న్యాయం విజయం, అసత్యంపై సత్యం, చీకటిపై వెలుగు సాధించిన విషయంగా పేర్కొన్నారు. వందేళ్ల కిందట ఇంత గొప్ప పండుగ సందర్భంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపన యాదృచ్ఛికం కాదన్నారు. ఇది వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న సంప్రదాయం పునరుజ్జీవనం, ఆ యుగం సవాళ్లను ఎదుర్కోవడానికి ఎప్పటికప్పుడు కొత్త అవతారాల్లో జాతీయ చైతన్యం వ్యక్తమవుతుందని.. ఈ యుగంలో సంఘ్ శాశ్వతమైన జాతీయ చైతన్యం సద్గుణ అవతారమన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ తన అద్భుతమన ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ నేడు భారత ప్రభుత్వం ప్రత్యేకంగా పోస్టల్ స్టాంప్, స్మారక నాణేలను విడుదల చేసిందన్నారు. వాటి ప్రత్యేకతను వివరిస్తూ.. రూ.100 నాణెం ఒక వైపు జాతీయ చిహ్నం, మరొక వైపు వరద ముద్రలో సింహంతో కూడిన భరతమాత చిత్రం ఉందని తెలిపారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో భారత మాత చిత్రం భారత కరెన్సీపై కనిపించడం ఇదే మొదటిసారి కావొచ్చన్నారు. ఈ నాణెంపై ఆర్‌ఎస్‌ఎస్ నినాదం 'రాష్ట్రే స్వాహా, ఇదం రాష్ట్రాయ ఇదం న మమ'




కూడా ఉందన్నారు. సంఘ్ గురించి మాట్లాడుతూ.. సాధారణ ప్రజలంతా కలిసి వచ్చి అసాధారణమైన, అపూర్వమైన పని చేస్తారన్నారు. నేటికీ సంఘ్ శాఖల్లో వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన అందమైన ప్రక్రియను చూస్తున్నామన్నారు. సంఘ్ శాఖా మైదానం ఒక స్ఫూర్తిదాయకమైన భూమి, ఇక్కడ స్వచ్ఛంద సేవకుడు అహం నుంచి స్వయం వరకు ప్రయాణం ప్రారంభిస్తాడని.. సంఘ్ శాఖలు వ్యక్తిత్వ వికాసానికి త్యాగపూరిత వేదికలని పేర్కొన్నారు. సంఘ్‌పై జరిగిన కుట్రలను కూడా ప్రధాని మోదీ ప్రస్తావించారు. స్వాతంత్ర్యం తర్వాత సంఘ్‌ను అణిచివేయడానికి ఎలా ప్రయత్నాలు జరిగాయో మనం చూశామని.. ప్రధాన స్రవంతిలోకి రాకుండా నిరోధించడానికి లెక్కలేనన్ని కుట్రలు జరిగాయన్నారు. పరమ పూజ్య గురూజీని తప్పుడు కేసులో ఇరికించారని.. జైలుకు కూడా పంపారన్నారు. 'కొన్నిసార్లు నాలుక దంతాల కింద నొక్కినప్పుడు, అది నలిగిపోతుంది. కానీ, మనం దంతాలు విరగ్గొట్టకోము. ఎందుకంటే దంతాలు మనవే. నాలుక కూడా మనదే' అన్నారు. సంఘ్ ప్రారంభం నుంచి దేశభక్తి, సేవకు పర్యాయపదమని.. విభజన బాధ లక్షలాది కుటుంబాలను నిరాశ్రయులను చేసినప్పుడు, స్వచ్ఛంద సేవకులు శరణార్థులకు సేవ చేవారన్నారు.

## పండగ వేళ గుడ్‌న్యూస్ చెప్పనున్న కేంద్రం..

# ఉద్యోగులకు డీఏ పెంపు?

పండగ వేళ కేంద్ర ప్రభుత్వంలోని ఉద్యోగులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం శుభవార్త చెప్పనున్నట్లు తెలుస్తోంది. డియర్‌నెస్ అలవెన్స్ (కరవు భత్యం) సరవణ చేయనున్నట్లు తెలిసింది. నేడు ప్రధాని అధ్యక్షతన జరిగే సమావేశంలో కేంద్ర మంత్రివర్గం దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా తెలిపాయి. మంత్రివర్గం ఆమోదం తర్వాత సవరించిన డీఏ జులై 1 నుంచే అమల్లోకి రానుంది. ప్రభుత్వ నిర్ణయంతో దాదాపు కోటి మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఉపశమనం లభించనుంది. కేంద్ర ప్రభుత్వం సాధారణంగా ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ పెంచుతుంది. ఇది జనవరి, జులైల్లో జరగాల్సి



ఉన్నప్పటికీ ఏటా మార్చి, అక్టోబరులో ప్రకటిస్తూ వస్తోంది. ఆలస్యంగా ప్రకటించినా.. బకాయిలతో కలిపి జనవరి, జులై నుంచే చెల్లిస్తారు. ముఖ్యంగా డీఏ సవరణ కోసం ఆల్ ఇండియా కన్జూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రియల్ వర్కర్స్‌ను ప్రాతిపదికగా తీసుకుంటుంది. ఇదే ద్రవ్యోల్బణాన్ని అంచనా వేస్తుంది. ఈ ఏడాది మార్చిలో 2శాతం పెంచింది. దీంతో డియర్‌నెస్ అలవెన్స్ రేటు 53శాతం నుంచి 55శాతానికి పెరిగింది. ఇప్పుడు ఎంత మేర పెంచుతారన్నదానిపై క్లారిటీ లేదు. గతేడాది అక్టోబర్‌లో మాత్రం దీపావళి కానుకగా డీఏ 3 శాతం పెంచిన విషయం తెలిసిందే. కేంద్రం డీఏను సరవించిన నేపథ్యంలో రాష్ట్రాలు సైతం తమ ఉద్యోగులకు ఆ మేరకు డీఏ పెంచే అవకాశం ఉంటుంది.

# డబ్బు, ఆహారం ఇస్తాం కోర్కెలు తీర్చండి

గాజాలో ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం రెండేళ్లుగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ యుద్ధంలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. వేల సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులయ్యారు. యుద్ధంతో తల్లడిల్లుతున్న గాజాలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడ ఆకలి కేకలు రోజురోజుకూ మిన్నంటుతున్నాయి. సంపూర్ణంగా గాజా మొత్తం కరవు పరిస్థితి ఏర్పడింది. ఆహారం దొరక్క గాజా వాసులు ఆకలితో అల్లాడిపోతున్నారు. కొన్ని దేశాలు గాజాపై ఆహారం జార విడుస్తున్నా అది అందరికీ అంగట్లేదు. చాలా మంది ఆకలికి అలమటిస్తున్నారు. దీంతో కుటుంబం కడుపు నింపేందుకు మహిళలు తమ శరీరాలను తాకట్టుపెట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. ఓ వైపు బాంబుల మోత.. మరోవైపు ఆకలి కేలకలు.. గాజాలో మరో చీకటి కోణం తాజాగా వెలుగులోకి వచ్చింది. యుద్ధం మాటున ఎన్నో ఆకృత్యాలు, అఘాయిత్యాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా మహిళలను ఆహారం కోసం ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఒకప్పుడు దర్జాగా బతికిన కుటుంబాలు సైతం ఆహారం కోసం రోడ్డుపై ఆర్తనాదాలు చేస్తున్నాయి. దీంతో ఐక్యరాజ్యసమితితోపాటూ పలు స్వచ్ఛంద సంస్థలు గాజాలో మానవతా సాయం అందిస్తున్నాయి. సర్వం కోల్పోయి రోడ్డున పడ్డ పౌరులకు ఆహారం, దుస్తులు, మెడిసిన్స్ సరఫరా చేస్తున్నాయి. అయితే, మానవతా సాయం



చేసేందుకు వచ్చిన కొందరు వేధింపులకు పాల్పడుతుండటం ఆందోళన కలిగిస్తోంది. యుద్ధం మాటున అనేక మంది మహిళలు లైంగిక దోపిడీకి గురవుతున్నారు. డబ్బు, ఉద్యోగం, ఆహారం ఇస్తాం.. అందుకు బదులుగా తమ కోర్కెలు తీర్చాలంటూ అక్కడి మహిళల్ని వేధిస్తున్నట్లు ఓ అంతర్జాతీయ మీడియా సంస్థ చేసిన సర్వేలో వెల్లడైంది. చాలా మంది మహిళలు తమ పట్ల హ్యూమానిటేరియన్ ఎయిడ్ వర్కర్లు చేస్తున్న వేధింపులను బయటపెట్టారు. 'వారాల తరబడి నా ఆరుగురు పిల్లలకు కడుపు నిండా ఆహారం పెట్టలేక పోయాను. అదే సమయంలో ఓ వ్యక్తి ఉద్యోగం ఇప్పిస్తానని నన్ను నమ్మించాడు. దీంతో అతడిని నమ్మి వెళ్తే నన్ను ఓ ఖాళీ అపార్ట్‌మెంట్‌కు తీసుకెళ్లాడు. అక్కడ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. గట్టిగా నిలదీయగా కొంత డబ్బు, ఆహారం ఇచ్చాడు. జాబ్ మాత్రం ఇవ్వలేదు' అంటూ ఓ మహిళ తనకు ఎదురైన అనుభవాన్ని సదరు మీడియా సంస్థతో పంచుకుంది. ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి ఇంటర్వ్యూకి పిలిచి లోదుస్తులపై పశ్నలు వేసినట్లు మరో మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. అంతటితో ఆగని ఆ వ్యక్తి.. ఆమెను బలవంతం చేయబోయాడు. దీంతో పై అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సదరు మహిళ తెలిపింది. అయినా లాభం లేదని పేర్కొంది. ఇలా ఈ రెండేండ్ల యుద్ధంలో ఎన్నో అఘాయిత్యాలు గాజాలో చోటు చేసుకున్నాయి. మహిళలకు ఉద్యోగం, ఆహారం, డబ్బు ఆశజూపి యూఎన్‌ఆర్‌డబ్ల్యూఏ ఉద్యోగులు, సిబ్బంది ఎన్నో అకృత్యాలకు పాల్పడుతున్నారు. లైంగిక వేధింపుల నుంచి రక్షించే పెసా (%ూజుూా%) వింగ్‌కు గతేడాది 18 ఫిర్యాదులు వచ్చాయి. అయితే, అవన్నీ చిన్నచిన్న కేసులే అని కొట్టిపారేశారు. అయితే, బయటకు రాని వాళ్లు వందల్లోనే ఉంటారని అంచనా. చాలా మంది మహిళలు లైంగిక దోపిడీకి గురై గర్భం దాల్చినట్లు కూడా గాజాలోని వైద్యులు చెబుతుండటం అక్కడి పరిస్థితికి అద్దం పడుతోంది. యుద్ధం ఆగి శాంతి నెలకొంటే తప్ప మహిళలపై ఈ అఘాయిత్యాలు ఆగేలాలేవు.

# ట్రంప్ పుణ్యమాని.. అమెరికాకు భారీ నష్టం తప్పదా?

**వాషింగ్టన్:** కీలకమైన బిల్లులకు ఆమోదం లభించకపోవడంతో అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్‌ను ఎదుర్కొంటోంది. మంగళవారం అర్ధరాత్రి దాకా కీలకమైన నిధుల బిల్లు విషయంలో సెనేట్‌లో హైడ్రామా నడిచింది. రిపబ్లికన్, డెమోక్రటిక్ పార్టీల మధ్య ఎంతకీ పొంతన కుదరలేదు. దీంతో, అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్‌లోకి వెళ్లింది. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం మొదలుకాగానే (భారత కాలమానం ప్రకారం బుధవారం ఉదయం 9.30కి) ఈ ప్రక్రియ ప్రారంభమైంది. అయితే, అమెరికాలో షట్‌డౌన్ మొదలైతే ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేము. 2018-19 మధ్య దాదాపు 35 రోజుల పాటు మూతపడింది. నాడు ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్నారు. అమెరికా చరిత్రలోనే అది సుదీర్ఘమైన షట్‌డౌన్‌గా నిలిచింది. ఇక, ఈసారి షట్‌డౌన్ ఎన్ని రోజులు కొనసాగనుంది అనే విషయం ప్రశ్నార్థకంగా మారింది. ఈ షట్‌డౌన్ కారణంగా అమెరికా తీవ్రంగా ప్రభావితం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**గత షట్‌డౌన్ (2018-19) నష్టం..**

35 రోజుల పాటు కొనసాగిన ఈ షట్‌డౌన్ అమెరికా చరిత్రలోనే అత్యంత దీర్ఘమైనది. అంచనా ప్రకారం.. 11 బిలియన్ డాలర్ల మేరకు అమెరికా ఆర్థిక వ్యవస్థకు తాత్కాలిక నష్టం వాటిల్లింది. ఇందులో 3 బిలియన్ డాలర్ల మేరకు జీడీపీ స్థిరంగా కోల్పోయింది. అంటే తిరిగి పొందలేని నష్టం ఇది. దీంతో.. 8,00,000 ప్రభుత్వ ఉద్యోగులు జీతం లేకుండా సెలవులోకి వెళ్లారు.

**భారీ నష్టం తప్పదా?..**




ప్రస్తుత షట్‌డౌన్ (2025) నష్టం అంచనా ప్రకారం.. దాదాపు 1,00,000 మంది ఫెడరల్ ఉద్యోగులు రేపటికి రాజీనామా చేయవచ్చని అంచనా ఉంది. దీంతో, 85% నష్టం వాటిల్లే అవకాశం ఉందని తాజా అంచనాలు సూచిస్తున్నాయి. పాస్‌పోర్ట్, వీసా, పబ్లిక్ మీడియా, ఆరోగ్య బీమా సబ్సిడీలు వంటి సేవలు తీవ్రంగా ప్రభావితమవుతాయి. ఫెడరల్ కాంట్రాక్టర్లు, చిన్న వ్యాపారాలు, పరిశోధన సంస్థలు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోవచ్చు. జీడీపీ, ఉద్యోగ గణాంకాలు, ద్రవ్యోల్బణ సూచికలు వంటి కీలక డేటా సేకరణలు నిలిపివేయబడతాయి. దీని వల్ల మార్కెట్‌లలో అనిశ్చితి పెరుగుతుంది. దీంతో, ఎంత మేరకు నష్టం వాటిల్లుతుందో అనే ఆందోళన అమెరికన్లలో నెలకొంది. గతంలో.. అమెరికా 1981 నుంచి ఇప్పటివరకు 15 సార్లు షట్‌డౌన్‌ను ఎదుర్కొంది(అన్నీ తక్కువ రోజుల వ్యవధిలోనే). 2018లో మాత్రం ట్రంప్ హయాంలో బోర్డర్ వాల్ డిమాండ్ కారణంగా 35 రోజుల షట్‌డౌన్ జరిగింది.. అమెరికా చరిత్రలో ఇప్పటిదాకా అయితే ఇది ఎక్కువ రోజులు. ఇదిలా ఉండగా.. గత ఆరు సంవత్సరాల్లో ఫెడరల్ ప్రభుత్వం షట్‌డౌన్ కావడం ఇదే ప్రథమం.

**ఎందుకీ షట్‌డౌన్?**


ప్రతి సంవత్సరం అక్టోబర్ 1న అమెరికా ఫెడరల్ ప్రభుత్వం కొత్త ఆర్థిక సంవత్సరాన్ని ప్రారంభిస్తుంది. ప్రభుత్వం నడవడానికి అవసరమైన నిధులు కాంగ్రెస్ ద్వారా ఆమోదించాలి. ఈ సంవత్సరం, రిపబ్లికన్లు తాత్కాలిక నిధుల బిల్లును ప్రవేశపెట్టారు, కానీ డెమొక్రాట్లు ఆరోగ్య బీమా సబ్సిడీల పొడిగింపును కోరారు. రిపబ్లికన్లేమో ఆ ఆరోగ్య బీమా అంశాన్ని బడ్జెట్ చర్చల నుంచి వేరుగా చర్చించాలని అన్నారు. దీంతో తాత్కాలిక నిధుల బిల్లు ఆమోదం పొంద లేదు. ఫలితంగా.. ప్రభుత్వం నిధుల్లేకుండా నిలిచిపోయింది. ఈ క్రమంలో.. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ వివాదాన్ని మరింత ఉద్రిక్తంగా మార్చారు. "షట్‌డౌన్ వస్తే, ఉద్యోగాల తొలగింపులు జరుగుతాయి. వాళ్లు డెమొక్రాట్లు అవుతారు" అంటూ ఆయన హెచ్చరించారు ఆ వెంటనే వైట్‌హౌస్ వర్గాలు ఫెడరల్ ఏజెన్సీలకు షట్‌డౌన్ ప్రణాళికలు అమలు చేయమని ఆదేశించాయి. సాధారణంగా నిధుల బిల్లు ఆమోదం పొందకపోతే.. ప్రభుత్వం వద్ద ఖర్చు చేయడానికి అధికారిక నిధులు ఉండవు. అప్పుడు షట్‌డౌన్ ఏర్పడుతుంది. షట్‌డౌన్ అనేది ప్రభుత్వ నిధుల కొరత వల్ల తాత్కాలికంగా సేవలు నిలిపివేయాల్సిన పరిస్థితి. ఇది ప్రజలపై, ఆర్థిక వ్యవస్థపై, అంతర్జాతీయ సంబంధాలపై కూడా ప్రభావం చూపుతుంది.

## రక్షణరంగం అభివృద్ధికి వినూత్న వ్యవస్థ



భారత రక్షణరంగంలో పరిశోధనను, అభివృద్ధిని బలోపేతం చేయడానికి వినూత్న వ్యవస్థను వృద్ధిచేస్తామని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. 'డిఫెన్స్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ 278వ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత యుద్ధాల్లో ఆధునిక సాంకేతికత బాగా పెరిగిందని, ఇది మనకు ఆందోళన కలిగించే విషయమని వ్యాఖ్యానించారు. కొత్తగా వస్తున్న సాంకేతికతలు ఏళ్లుగా జరిగిన పరిశోధన, అభివృద్ధి ఆధారంగా రూపొందించినవని రాజ్‌నాథ్ చెప్పారు. ఆ సాంకేతికతలను మనం కూడా అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మన చుట్టూ ఉన్న పరిస్థితులు మారిపోతున్నాయని, భద్రతా అవసరాలు పెరిగిపోయాయని వ్యాఖ్యానించారు. అందుకే రక్షణ బడ్జెట్ కూడా ఏటా పెరుగుతుందని అన్నారు. బడ్జెట్ పెరుగుదలతో దాన్ని తెలివిగా ఉపయోగించాల్సిన బాధ్యత రెట్టింపు అయ్యిందన్నారు. రక్షణరంగంలో సాంకేతిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రక్షణ మంత్రి చెప్పారు. మన సాంకేతిక వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు నిధులు పెంచుతున్నట్లు తెలిపారు.

## మావోయిస్టుల కుట్ర భగ్నం
## భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం




**బీజాపూర్:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో భద్రతా దళాలు మావోయిస్టుల కుట్రను భగ్నం చేయడంలో విజయం సాధించాయి. పామెడ్ ప్రాంతంలోని కౌరగుట్ట అడవుల్లో కోబ్రా 208 బెటాలియన్ ఇటీవలి కాలంలో ముమ్మరంగా మావోయిస్టుల కోసం గాలిస్తోంది. ఈ నేపథ్యంలో మావోయిస్టులు పెద్ద మొత్తంలో దాచిపెట్టిన పేలుడు పదార్థాలను, రోజువారీ ఉపయోగించే వస్తువుల డంప్‌ను బెటాలియన్ స్వాధీనం చేసుకుంది. ఈ పేలుడు పదార్థాలను కోబ్రా 208 బెటాలియన్ కాంచల్ గ్రామ అడవుల్లోని ఒక గొయ్యిలో కనుగొంది. ఈ పేలుడు పదార్థాలను మావోయిస్టులు ఏదో భారీ కుట్ర కోసం సేకరించారని భద్రతా దళాలు భావిస్తున్నాయి. కోబ్రా 208 బెటాలియన్ సకాలంలో అప్రమత్తం కావడంతో మావోయిస్టుల కుట్ర విఫలమయ్యిందని 'హరిభూమి' తన కథనంలో పేర్కొంది. నక్సలైట్ల స్థావరం నుండి భద్రతా దళాలు.. గన్ పౌడర్, బీజీఎల్ సెల్స్, కార్డెక్స్ వైర్, బీజీఎల్ రౌండ్లు, ఆర్డీఎక్స్, ఎలక్ట్రిక్ డిటోనేటర్లు, నాన్ ఎలక్ట్రిక్ డిటోనేటర్లు, బాణసంచా, బారెల్స్‌లో ఉపయోగించే ఇనుప రాడ్‌లు, ఇంప్రూవైజ్డ్ గ్రెనేడ్‌లు, క్రిస్టల్ షుగర్, రైఫిల్ బోనెట్‌లు, ఇనుప పటకారు, ఇనుప రాడ్‌లు, ఇనుప కట్టర్లు, బ్యాటరీలు, సోలార్ ఇన్వర్టర్లు, లిథియం బ్యాటరీలు, స్పూల్ వైర్లు రాగి వైర్లను స్వాధీనం చేసుకున్నాయి.

## కరూర్ తొక్కిసలాట..
## టీవీకే అధినేత విజయ్ కీలక నిర్ణయం



**చెన్నై:** కరూర్ ర్యాలీ దుర్ఘటనతో సినీ నటుడు, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల పర్యటనను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. గత శనివారం సాయంత్రం తమిళనాడులోని కరూర్‌లో విజయ్ నిర్వహించిన మీట్ ద పీపుల్ ర్యాలీలో తొక్కిసలాట జరిగి 41 మంది మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో విజయ్‌పై రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమైన నేపథ్యంలో విజయ్ తన టీవీకే పార్టీ రాష్ట్రవ్యాప్త ఎన్నికల ప్రచారాన్ని రెండు వారాల పాటు నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు టీవీకే తన అధికారిక 'ఎక్స్' వేదికగా విజయ్ పర్యటనను నిలిపివేస్తున్నట్లు ట్వీట్ చేసింది. 'మా ప్రియమైన వారిని కోల్పోయినందుకు మేము బాధలో ఉన్న ఈ పరిస్థితిలో రాబోయే రెండు వారాల పాటు బహిరంగ సభలను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నాం' అని ట్వీట్‌లో పేర్కొంది. పార్టీ అధినేత విజయ్ ఆదేశాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ట్వీట్‌లో వెల్లడించింది. అసెంబ్లీ ఎన్నికలపై పార్టీ భవిష్యత్ కార్యచరణకు సంబంధించిన వివరాలను త్వరలో ప్రకటిస్తాం'అని తెలిపింది.

## గాజాపై ట్రంప్ ప్లాన్‌ను స్వాగతిస్తూ మోదీ ట్వీట్..
## ప్రధాని పోస్టును రీపోస్టు చేసిన అమెరికా అధ్యక్షుడు

ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు కీలక ముందడుగు పడిన విషయం తెలిసిందే. గాజాలో యుద్ధం ముగింపుకు ట్రంప్ సూచించిన 20 సూత్రాల శాంతి ఫార్ములాకు ఇజ్రాయెల్ అంగీకరించింది. గాజాపై ట్రంప్ ప్రణాళికను భారత్ కూడా స్వాగతించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా రీపోస్ట్ చేయడం ఆసక్తికరంగా మారింది. గాజాలో యుద్ధం ముగించేందుకు ట్రంప్ చేసిన ప్రణాళికను స్వాగతిస్తున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం తెలిపారు. ట్రంప్ ప్రణాళిక పశ్చిమాసియాలో దీర్ఘకాలిక శాంతికి మార్గమని పేర్కొన్నారు. యుద్ధం ముగించి శాంతిని నెలకొల్పే ఈ ప్రయత్నానికి అందరూ మద్దతు ఇస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఆ పోస్టుకు ఎలాంటి వ్యాఖ్యలూ చేయకుండానే ట్రంప్ రీపోస్టు చేశారు. టారిఫ్‌ల నేపథ్యంలో ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల వేళ మోదీ పోస్టును ట్రంప్ రీపోస్టు చేయడం ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సోమవారం రాత్రి వాషింగ్టన్ డీసీలో చర్చలు జరిపిన అనంతరం గాజాలో కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అంగీకరించారు.

# కేసీఆర్‌కు రైతుకు ఉన్నది పేగు బంధం.. కాంగ్రెస్‌కు ఉన్నది కేవలం ఓటు బంధం

**హైదరాబాద్:** కేసీఆర్ పాలన గురించి నోరు పారేసుకునే వారికి జాతీయ నేర గణాంక విభాగం నివేదిక చెప్పుపెట్టు సమాధానమని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. 2014లో రైతు ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉన్న తెలంగాణ నేడు 14వ స్థానానికి పరిమితమైందన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నదాతల ఆత్మహత్యలు రికార్డు ఉస్థాయిలో 95.84 శాతం తగ్గాయని చెప్పారు. రైతును రాజును చేయాలన్న కేసీఆర్ సంకల్పానికి, చేసిన నిర్విరామ కృషికి వచ్చిన ఫలితమని చెప్పారు. కేసీఆర్‌కు రైతుకు ఉన్నది పేగు బంధం, ఆత్మ బంధం అయితే.. కాంగ్రెస్‌కు ఉన్నది కేవలం ఓటు బంధం మాత్రమేనని విమర్శించారు. ‘2014లో 1347 రైతు ఆత్మహత్యలు నమోదు కాగా, 2023 నాటికి 56కి తగ్గుదల. 2014లో రైతు ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉన్న తెలంగాణ నేడు 14 వ స్థానికి పరిమితం. 2023లో దేశవ్యాప్తంగా 10,786 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోగా అందులో తెలంగాణ వాటా కేవలం 0.51 శాతం. 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నదాతల ఆత్మహత్యలు



రికార్డు స్థాయిలో 95.84 శాతం తగ్గుదల. ఇవి మాటలు కాదు, కేసీఆర్ తిరగరాసిన రికార్డులు, కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్న వాస్తవాలు. రైతును రాజు చేయాలన్న కేసీఆర్ సంకల్పానికి, వారు చేసిన నిర్విరామ కృషికి వచ్చిన ఫలితం ఇదంతా! స్వరాష్ట్రంలో ఒక్కో పథకంతో వ్యవసాయరంగానికి జీవం పోశారు. సాగును బాగు చేశారు. రుణమాఫీతో రైతన్నకు ధీమా దొరికింది. రైతు బంధు బంధువు అయ్యింది. రైతు బీమా కొండంత భరోసా ఇచ్చింది. 24 గంటల ఉచిత విద్యుత్తు వెలుగులు నింపింది. పంట కొనుగోళ్లతో ప్రోత్సాహం అందింది. కాళేశ్వరం ప్రాజెక్టుతో సాగునీటి గోస తీరింది. మిషన్ కాకతీయతో చెరువుల పునరుద్ధరణ జరిగింది. భూగర్భ జలాలు ఉబికి బీడు భూములను పంట పొలాలుగా మార్చింది. ఉమ్మడి పాలనలో నిత్య దుర్భిక్షం, సాగు విధ్వంసం, వలసల దురవస్థ, ఆత్మహత్యల దౌర్భాగ్యం.. తెలంగాణ. స్వరాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులతో సుజలమై, ధాన్యపురాశులతో సుఫలమై, సాగుభూమి సస్యశ్యామలమై.. కేసీఆర్ పాలనలో విరాజిల్లింది తెలంగాణ. తెలంగాణను అన్నంగిన్నెగా దేశానికే ఆదర్శంగా నిలిపింది కేసీఆర్. ఆత్మహత్యల తెలంగాణను, అన్నపూర్ణగా మార్చింది కేసీఆర్. కేసీఆర్ పాలన గురించి నోరు పారేసుకునే వారికి ఇది చెంపపెట్టు సమాధానం. కేసీఆర్ కు రైతుకు ఉన్నది పేగు బంధం, ఆత్మ బంధం అయితే.. కాంగ్రెస్ కు ఉన్నది కేవలం ఓటు బంధం.’ అని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

# స్థానిక సమరానికి పార్టీలు రెడీ

-మొదటిపేజీ తరువాయి

సాగనున్నాయి. మొదటగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, ఆ తర్వాత సర్పంచ్ ఎన్నికలు జరగనుండటంతో నెలన్నర పాటు గ్రామాల్లో ఎన్నికల వాతావరణం కనిపించనుంది. ఆ తర్వాత మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు కూడా నిర్వహించే అవకాశం ఉంది. దీంతో రాజకీయ పార్టీలన్నీ విమర్శలు, ప్రతి విమర్శలకు కత్తులునూరుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీకి కొంత మేర కలసివ స్తాయి. చేసిన అభివృద్ధి, సంక్షేమంతో పాటు భవిష్యత్‌లో చేయాల్సిన పనులు చెప్పుకోవడానికి అధికార పక్షానికి అవకాశం ఉం టుంది. ఇక ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వ వైఫల్యాలు, అమలుకాని ఎన్నికల హామీలపై ప్ర భుత్వాన్ని ప్రశ్నిస్తూ ఇరుకునపెట్టే ప్రయత్నం చేస్తుంటాయి. అధికార కాంగ్రెస్ పార్టీ, స్థానిక ఎన్నికల్లో విజయం సాధించేందుకు పటిష్టమైన ప్రణాళికలు రచిస్తున్నది. ఒక వైపు పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతానికి చర్యలు తీసుకుంటూనే మరో వైపు బీఆర్ఎస్, బీజేపీపైన విమర్శల జోరు పెంచు తోంది. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాళేశ్వరం, ఫార్ములా ఈ కారు రేసులో అవినీతి జరిగిందని, విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. బీఆర్ఎస్ హయాంలో రూ. లక్ష కోట్లకు పైగా అవినీతి జరిగిందని విమర్శలతో పాటు బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తోంది. పార్టీ అధికారంలోకి వచ్చాక అమలుచేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రచారాస్త్రాలుగా మల్చుకోవాలని భావిస్తున్నది. ప్రధానంగా రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న వరికి రూ. 500 బోనస్ , ధరణి స్థానంలో భూమాత పోర్టల్ తీసుకురావడం వంటి అంశాలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రభావం చూపుతాయని అధికార కాంగ్రెస్ పార్టీ అం చనా వేస్తున్నది.దీంతోపాటు ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత గృహవిద్యుత్, రూ. 500 లకే గ్యాస్, రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ వంటి అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయించింది. అంతేకాకుండా గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన, ఫోర్త్ సిటీకి ఫౌండేషన్, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య అభివృద్ధి, మూసీ నదీ ప్రక్షాళన, ఇం టిగ్రేటెడ్ స్కూల్స్ వంటి కార్యక్రమాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్తామని కాంగ్రెస్ నేత లు చెబుతున్నారు.ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని కూడా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయిం చారు. అయితే యూరియా సమస్యపై క్షేత్రస్థాయిలో కొంతమేర వ్యతిరేకత వచ్చినప్ప టికి.. కేంద్రంతో ఎప్పటికిప్పుడు సంప్రదింపులు నిర్వహించి యూరియా సమస్యను చాలా వరకు పరిష్కరించినట్టు భావిస్తున్నారు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ కూడా పార్టీ శ్రేణులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూనే ఉంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా సమస్యలపై నిరంతరం క్షేత్రస్థాయిలో ఉంటూ పార్టీ కేడర్‌కు దిశానిర్దేశం చేస్తోంది. బీఆర్ఎస్ అధికారం కోల్పోయాక .. ఆ తర్వాత వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క ఎంపీ సీటు గెలుచుకోకపోవడంతో కొంతకాలం స్థబ్దతగా ఉన్నప్పటికి.. ఇప్పుడు ప్రభు త్వంపై విమర్శలు జోరు పెంచింది.ప్రభు త్వం తీసుకొచ్చిన హైడ్రాతో పేదల బతుకులు ఆగమైనాయని, యూరియా కొరతను తీర్చడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని క్షేత్ర స్థాయిలో ఆందోళలను చేపడుతూ పార్టీలో మరింత కదలిక తీసుకొచ్చే ప్రయ త్నం చేస్తున్నారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గజ్వేల్‌లోని తన వ్యవసాయ క్షేత్రం నుంచే పార్టీ శ్రేణులను ఎన్నిక లకు సన్నద్ధం చేస్తున్నారు.ఇక కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు పార్టీ ముఖ్య నేతలు నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తు న్నారు. తద్వారా పార్టీ శ్రేణులను పనిలో పెడుతున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేయడంలో ప్రభుత్వం విఫలమైందని ‘బాకీ కార్డు’ పేరుతో వినూత్న కార్యక్ర మాన్ని బీఆర్ఎస్ చేపట్టింది. యూరియా కొరతతో రైతులు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, అది తమకు స్థానిక సం స్థల ఎన్నికల్లో కలిసి వస్తుందనే అభిప్రాయం తో గులాబీ నేతలున్నారు. లోకల్‌బాడీ ఎన్నికల్లో ఈసారి సత్తా చాటాలని కమల దళం ఉవ్విళ్లూరుతోంది. ఎన్నికల హామీలు నేరవేర్చడం, ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా బీజేపీనే అంటూ ఆ పార్టీ నేతలు చెప్పుకుంటున్నారు. గ్రామాల్లో యువత మెజార్టీగా బీజేపీనే ఆదరిస్తున్నారని, పంచాయతీల్లో మెరుగైన స్థానాలు వస్తాయనే అంచనాతో ఉన్నారు. 20 నెలల కాంగ్రెస్ పాలనలో గ్రామాలకు చేసిందేమి లేదని, ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు కేంద్ర వాటా ఉందన్న విషయాన్ని ప్రజలకు వివరించనున్నారు. వీటితో పాటు జాతీయ రహదారులు, కేంద్రం నిధులతోనే జాతీయ ఉపాధి హామీ పనుల వంటివి అమలవుతున్నాయనే విషయాన్ని ప్రజలకు వివరించాలనే ఆలోచనతో ఉన్నారు. అసెంబ్లీలో 8 మంది ఎమ్మెల్యేలతో పాటు 8 మంది ఎంపీలు కూడా ఉన్నందున ఆయా నియోజక వర్గాల్లో బీజేపీకి అనుకూల పవనాలు వీస్తాయని ఆ పార్టీ నాయకులు ఆశిస్తున్నారు.స్థానిక ఎన్నికల్లో టికెట్ సాధించేందుకు ప్రధాన పార్టీలకు చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలు తమ ప్రయత్నాలను స్పీడప్ చేశారు. రాష్ట్ర పార్టీ ముఖ్య నేతల దగ్గర లాబీయింగ్ పెరిగినట్టు తెలుస్తున్నది. రిజర్వేషన్ల ప్రకారం తమకు కలిసి వచ్చే ఆయా సామాజికవర్గాల నేతలు టికెట్లపై తమ వాదనలు పార్టీ ముఖ్యుల దగ్గర వినిపిస్తూ టికెట్లు తమకే ఇవ్వాలని విజ్ఞప్తులు చేసుకుంటున్నారు. రిజర్వేషన్ల ద్వారా ఈసారి జనరల్ స్థానాలు తగ్గడంతో ఆ సీట్లపై భారీఎత్తున ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ప్రధానంగా అధికార పార్టీలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ బంధువులు, వారసులను రంగంలోకి దింపేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు గ్రామాల్లో పట్టున్న నాయకులను బరిలో దింపాలనే ఆలోచనతో ఉన్నారు. అన్ని పార్టీలకు చెందిన ఆశావాహులు మాత్రం గ్రామాల్లో వివిధ కార్యక్రమాలకు హాజరవుతూ గత కొన్ని నెలలుగా హడావుడి చేస్తున్నారు.

# కొత్తవారికే సీట్లా... రిజర్వేషన్లతో తారుమారైన లెక్కలు

**నిజామాబాద్ :** ప్పుడు ఎప్పుడు అని ఎదురు చూసిన ఎన్నికల సైరన్ మోగింది. స్థానికం సమరానికి సన్నద్ధం కావాలని ఎన్నికల కమిషన్ పిలుపునిచ్చింది. మరోవైపు పంచా యతీ పోరుకు పట్టుదలతో కృషి చేయాలని ఆయా పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. పంచాయతీ పోరుతో పల్లెల్లో ఎన్నికల వేడి కాస్తుంది. నువ్వా నేనా అనే రీతిలో పోటీదారులు సమరానికి సై అంటున్నారు.జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలను రెండు విడతలుగా నిర్వహించగా, పంచాయతీ ఎన్నికలను మూడు విడుత లగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లకు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర, జిల్లా అధికార యంత్రాంగం అప్పుడే ఎన్నికల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. సమీక్షలు సమావేశాలతో కలెక్టర్ స్థాయిని మొదలుకొని డివిజన్ స్థాయి అధికారుల వరకు బిజీగా ఉన్నారు.ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్లు కొందరి ఆశావా వులకు నిరాశ మిగిల్చాయి. ఈ దఫా ఎన్నికల్లో తామే పోటీగా ఉంటామని భావించిన వారికి రిజర్వేషన్లు ‘నో’ అనే దిబ్బ కొట్టాయి. జనాభా గణాంకాల ప్రకారం ఈ దఫా ఎన్నికలు అనూహ్య రీతిలో రిజర్వేషన్లు మారిపోయాయి. ఈసారి స్థానికం ఎవరికి అనుకూలంగా ఉంటుందన్న చర్చ జోరుగా సాగుతోంది. మరోవైపు కమలనాథులు సైతం ప్రధాని మోదీ చరిష్మాతో అనుకూలమైన చోట్లల్ల పాగా వేసే ప్రయత్నం చేస్తు న్నారు. గత మాసం రోజుల నుండి ఎన్నికల నగరా కోసం వేచి చూసిన వాళ్లంతా ఎన్నికల కమిషన్ నుండి సైరన్ మోగడంతో పలు పార్టీలు తమ పంతాను మొదలుపెట్టాయి. రాష్ట్రవ్యాప్తం గా 565 జెడ్పిటిసి స్థానాలు, 5749 ఎంపీటీసీ స్థానాలకు గాను రెండు విడతలుగా ఎన్నికలు జరగనున్నాయి. అలాగే మూడు విడతలుగా పంచాయతీ పోలింగ్ జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా పంచాయితీ ఎన్నికల్లో 81,65,894 మంది పురుష ఓటర్లు ఉండగా, 85 లక్షల 36,770 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. మరో 54 ఇతరుల ఓటర్లు ఉండగా, ఒక కోటి 67 లక్షల 3165 మంది ఓటర్లు పంచాయతీ పూర్ లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరి అనుగ్రహాన్ని పొంది విజేతలుగా నిలిచేందుకు అభ్యర్థులు రంగంలోకి దిగనున్నారు.ఇప్పటికే కాంగ్రెస్ బి ఆర్ఎస్, బిజెపి, సిపిఐ సిపిఎం పార్టీలు సమర్థులైన అభ్యర్థుల వేటలో నిమగ్నులై ఉన్నారు. ఆయా ప్రాదేశిక నియోజకవర్గం స్థాయిలో ప్రజల్లో ఎవరెవరికి పట్టుంది అన్న విషయాలను పరిగణలో తీసుకొని వారిని అభ్యర్థు లుగా రంగంలోకి దింపేందుకు మూడు పార్టీల నేతలు సమాలోచనలు చేస్తున్నారు.ఇప్పటికే జెడ్పిటిసి ఎంపీటీసీ, ఎంపీపీ స్థానాలకు రిజర్వేషన్లను ఎన్నికల కమిషన్ ప్రకటించింది. దీంతోపాటు సర్పంచులకు వార్డు మెంబర్ల స్థానాలకు రిజర్వేషన్లు ప్రకటించింది. కామారెడ్డి జిల్లాలో బాన్సువాడ జెడ్పిటిసి స్థానం బీసీకి కేటాయించగా, భిక్కనూర్ బీసీకి కేటాయించారు. బిబిపేట్ బీసీ మహిళకు రాగ, బిచ్కుంద అన్ రిజర్వ్ కు, బీర్కూర్ అన్ రిజర్వుడుకు కేటాయించారు.దోమకొండ అన్ రిజర్వ్ మహిళకు దక్కగా, డోంగ్లి షెడ్యూల్ క్యాస్ట్ మహిళకు, గాంధారి బిసి మహిళకు కేటాయించారు. కామారెడ్డి ఎస్సి కి కేటాయించగా, లింగంపేట్ బీసీకి కేటాయించారు, మాచారెడ్డి ఎస్టి మహిళకు, మద్నూర్ బీసీ సామాజిక వర్గానికి దక్కింది. మహమ్మద్ నగర్ బీసీ మహిళకు వెళ్లగా, నాగిరెడ్డిపేట్ ఎస్సీ మహిళకు రిజర్వ్ అయింది. నస్రుల్లాబాద్ అన్ రిజర్వుడు గా కేటాయించగా, నిజాంసాగర్ బీసీ మహిళకు కేటాయించారు.పాల్వంచ బిసి వర్గానికి పోగా, పెద్ద కొడపుగల్ బీసీకి కేటాయించారు. పిట్లం అన్ రిజర్వుడు మహిళకు కేటాయించగా, రాజంపేట ఎస్టి కి దక్కింది. రామారెడ్డికి బీసీ మహిళకు, సదాశివ నగర్ అన్ రిజర్వుడు మహిళకు కేటాయించారు. తాడ్వాయి అన్ రిజర్వుడు కాగా, ఎల్లారెడ్డికి అన్ రిజర్వుడు మహిళలకు కేటాయించారు . జడ్పిటిసి స్థానాలతో పాటు మండల పరిషత్ అధ్యక్షుల స్థానాల రిజర్వేషన్లు కూడా ఎన్నికల కమిషన్ రిజర్వేషన్లను ప్రకటించింది.బాన్సువాడ బిక్కనూర్ బీసీలకు కేటాయించగా, బిబిపేట్ బీసీ మహిళకు బిచ్కుంద అన్ రిజర్వ్ మహిళకు, బీర్కూర్ అన్ రిజర్వ్ మహిళకు, దోమకొండ అన్ రిజర్వుడు , డోంగ్లి ఎస్సీ మహిళకు, గాంధారి బీసీకి కేటాయించారు. జుక్కల్ ఎస్సీకి, కామారెడ్డి ఎస్టీ మహిళలకు, లింగంపేట్ బీసీకి వర్గానికి దక్కింది. మాచారెడ్డి ఎస్ టి మహిళ కు రాగా, మద్నూర్ బీసీ కి వెళ్ళింది. మహమ్మద్ నగర్ బిసి మహిళకు, నాగిరెడ్డిపేట్ ఎస్సీకి కేటాయించారు.నస్రుల్లాబాద్ అన్ రిజర్వ్ మహిళకు, నిజాంసాగర్ బీసీ మహిళకు కేటాయించగా పాల్వంచ బిసి మహిళ ఖాతాలోకి వెళ్ళింది. పెద్ద కోడప్గల్ బిసి మహిళకు, పిట్లం అన్ రిజర్వ్ కేటాయించగా, రాజంపేట ఎస్టికి కేటాయించారు. రామారెడ్డికి బీసీ మహిళకు సదాశివ నగర్ కు అన్ రిజర్వుడు కేటాయించగా, తాడ్వాయికి అన్ రిజర్వ్ మహిళకు, ఎల్లారెడ్డి అన్ రిజర్వుడుకు కేటాయిస్తూ ఎన్నికల కమిషన్ రిజర్వేషన్లను ప్రకటించింది.గత ఏడాదికాలంగా చాలా చోట్లలో తామే జడ్పిటిసిలుగా, సర్పంచులుగా పోటీలో నిలిచి గెలుపొందుతామని ఆశతో ఆయా ప్రాంత ప్రజలను మచ్చిక చేసుకునేందుకు పెద్ద మొత్తంలో ఖర్చు చేసుకున్నారు. ఆలయాలకు విరాళాలు ఇవ్వడం, పర్వదినాల్లో అన్నదానాలు పెట్టడం, సమస్యల్లో ఉన్నవారికి ఆర్థికంగా ఆదుకోవడం, పెళ్లిళ్లకు ఇతరత్రా కార్యక్రమాలకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు ఆశావాహులు లక్షల్లో ఖర్చు చేసుకున్నారు.ప్రస్తుతం రిజర్వేషన్ల దెబ్బ వారి ఆలోచనలు బెడిసి కొట్టింది. సామాజిక వర్గం ప్రకారం పురుషులకు రిజర్వ్ అవుతాయి అనుకున్న స్థానాలు మహిళలకు రిజర్వు కావడం, బీసీ వర్గానికి దక్కుతాయనుకున్న ప్రాంతాలు ఎస్సీ కోటాలోకి వెళ్లిపోవడం, తమ వర్గానికి వస్తాయనుకున్న ప్రాదేశిక నియోజకవర్గం జనరల్ గా రిజర్వ్ కావడంతో వారి ఆశలపై రిజర్వేషన్లు నీళు చల్లాయి. ఇంతకాలం తమ తమ స్థానాల్లో పట్టు సాధించి అభ్యర్థులుగా ఉంటాం అనుకున్న వారు పోటీకి దూరం కాగా బరిలోకి దిగేందుకు ముందుకు వస్తున్నాయి. ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని వారు కూడా ఈసారి స్థానికం పంచాయతీ పోరులో అభ్యర్థులుగా నిలబడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రజా సమస్యలు, సామాజిక స్పృహ, ప్రగతి అనే అంశాలపై ఏమాత్రం అవగాహన లేని వారు కూడా రిజర్వేషన్ల ప్రక్రియతో ఎన్నికల్లో నిలబడే ఛాన్స్ వచ్చింది.వారిని బరిలోకి దింపి గెలిపించుకోవాలన్న తహతహ ప్రధాన పార్టీ నేతలు తొలగిసలాడుతోంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల్లో స్థానిక సమరం ఈసారి వాడి వేడిగా సాగనుంది.

## మాదంతా ఖాకీ బుక్.. పింక్ బుక్ తెలీదు




-మొదటిపేజీ తరువాయి

ఖాళీలు ఉన్నాయని.. ఆ నియామకాలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. బేసిక్ పోలీసింగ్‌తో సాంకేతికతను ఉపయోగించుకుని మరింత సమర్థవంతంగా పని చేస్తామని డీజీపీ తెలిపారు.

**మావోయిస్టులు.. ఆ భయం వద్దు..**

మావోయిస్టు పొలిట్ బ్యూరో మల్లోజుల వేణు గోపాల్ ఇటీవల ఒక ప్రకటన రిలీజ్ చేశారని.. బయటకు రావడానికి, ఆయుధాలు వదిలి పెట్టడానికి నిర్ణయం తీసుకున్నా మంటూ ప్రకటన విడుదల చేశారన్నారు. జనరల్ సెక్రటరీ బసవరాజు ఉన్నపుడే ఆ నిర్ణయం జరిగిందని వేణుగోపాల్ ప్రకటనలో పేర్కొన్నారని చెప్పారు. వేణుగోపాల్ ఇచిన స్టేట్‌మెంట్‌ను జగన్ ఖండించారని.. ప్రజా పోరాట పంథా సక్సెస్ అవల్లేదని మావోయిస్టులే అంటున్నారని డీజీపీ వెల్లడించారు. పోలీసులు వేధిస్తారని భయం లేకుండా ఎలాంటి సంశయం లేకుండా మావోయిస్టుల జన జీవన స్రవంతిలోకి రావాలని విజ్ఞప్తి చేశారు. చాలా మంది ఇప్పటికే పార్టీ నుంచి బయటకు వస్తున్నారని.. రీసెంట్ సెంట్రల్ కమిటీ మెంబర్ కవితక్క కూడా లొంగిపోయారన్నారు. మావోయిస్టులతో తమకు ఇక్కడ సమస్య లేనప్పుడు వాళ్ళతో చర్చలు అనవసరమని చెప్పారు.

**పూర్తి సహకారం...**

సైబర్ సెక్యూరిటీ, ఈగల్ టీంలకు పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. బేసిక్ పోలీసింగ్ – విజువల్ పోలీసింగ్ మానిటరింగ్ సిస్టమ్ ఇంప్రూవ్ చేస్తామన్నారు. ‘మాకు ఉన్నదంతా ఖాకీ బుక్.. మాకు పింక్ బుక్ గురించి తెలియదు. ఇతరుల వ్యక్తిత్వ హనానికి పాల్పడేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడితే చర్యలు తీసుకుంటాం’ అంటూ నూతన డీజీపీ శివధర్ రెడ్డి హెచ్చరించారు.

**స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థంగా నిర్వహిస్తాం**

రాష్ట్రంలో పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరగా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరతామని నూతన డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. మాకు బలమైన జట్టు ఉంది. క్షేత్రస్థాయిలో సాంకేతికతను వినియోగించుకుంటాం. పోరాట మార్గం వీడేందుకు సిద్ధమని ఇటీవల నక్సల్స్ నేత లేఖ రాశారు. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని వారిని కోరుతున్నాం. మావోయిస్టుల సిద్ధాంతాలు ఆచరణలో విఫలమయ్యాయని భావిస్తున్నాం. లొంగిపోయిన వారికి అన్ని రకాలుగా అండగా ఉంటాం. రాష్ట్రంలో పోలీసుస్టేషన్ల సంఖ్య కంటే పోలీసుల్లో నైపుణ్యాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటాం. పోలీసు శాఖ ప్రత్యేక విభాగాల్లోని ఖాళీలను నిపుణులతో భర్తీ చేస్తాం” అని డీజీపీ తెలిపారు.

## గెలుపే లక్ష్యం..

-మొదటిపేజీ తరువాయి

నియోజకవర్గంలో ఎప్పటికప్పుడు పార్టీ తరుపు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బూత్ లెవల్ కమిటీలను ఏర్పాటు చేసుకుని చాపకింద నీరులా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాషాయ దళం క్యాంపెయినింగ్ కొనసాగిస్తోంది. ఇప్పటి వరకు చేపట్టిన కార్యక్రమాలు, ఇక ముందు అనుసరించాల్సిన వ్యూహాలపై మానిటరింగ్ కమిటీతో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రాంచందర్ రావు అత్యవసర భేటి అయ్యారు. బూత్ లెవల్ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలతో పాటు కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలతో మమేకమయ్యేలా కార్యక్రమ్నాల చేపట్టాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఓటర్ నాడీ తెలుసుకుని అందుకు తగ్గట్లు ప్రణాళికలు రచించుకుంటున్నారు. ముఖ్యంగా బీజేపీ తరపున అభ్యర్థి ఎవరన్నదానిపై పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతోంది. టికెట్ కావాలంటూ ఇప్పటి వరకు రాష్ట్ర నాయకత్వానికి వచ్చిన వినతులపైనా చర్చించినట్లు తెలుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన హైదరాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి తనకే మళ్లీ అవకాశం ఉంటుందన్న గట్టి ధీమాతో ఉన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా అన్ని కార్యక్రమాలు నియోజకవర్గంలో ఆయనే చూసుకుంటున్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సపోర్ట్ తనకే ఉంటుందని, టికెట్ పక్కా లంకలకే అన్న ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది. మరోవైపు జూబ్లీహిల్స్ బీజేపీ టికెట్ రేసులో లంకల దీపక్ రెడ్డి తర్వాత బలంగా వినిపిస్తున్న పేర్లు కీర్తి రెడ్డి, ఆకుల విజయ, వీరపనేని పద్మ. ఈ ముగ్గురు మహిళా కోటాలో తమకు అవకాశం ఇవ్వాలని అడుగుతున్నారు. కీర్తిరెడ్డి గతంలోనూ జూబ్లీహిల్స్ టికెట్ ఆశించారు. కిషన్ రెడ్డి అనుచర వర్గం కావడం, ఆర్థికంగా బలంగా ఉండటం, మహిళా కేటగిరీ ఆమెకి కలిసి వస్తుందని అనుకుంటున్నారు. ఇప్పటికే ఆమె తన మనసులోని మాట రాష్ట్ర నాయకత్వం ముందు పెట్టినట్లు తెలుస్తోంది. టికెట్ ఆశిస్తున్న మరో మహిళా నేత ఆకుల విజయ. రాష్ట్రంలో బీసీ చుట్టే రాజకీయం నడుస్తున్న వేళ జూబ్లీహిల్స్‌లో బీసీలకు అవకాశం ఇవ్వాలనే అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారు. ఆకుల విజయ బీసీ మహిళ. గతంలో మహిళా మోర్చా అధ్యక్షురాలిగా పనిచేయడం, రాష్ట్ర నేతల్లో కొద్దిమంది మద్దతు ఉండటంతో టికెట్ ఇస్తారన్న ఆశలు పెట్టుకున్నారు. అధికార కాంగ్రెస్ బీసీని బరిలోకి దించాలని చూస్తోందని.. బీజేపీ నుంచి కూడా బీసీనైన తనకు సీటు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. మరో బీజేపీ మహిళా నేత వీరపనేని పద్మ కూడా టికెట్ ఇస్తే పోటీ చేస్తానంటూ రిక్వెస్ట్ పెట్టుకున్నారు. మొత్తంగా ఓ వైపు జూబ్లీహిల్స్ లో గెలుపుకోసం వ్యూహాలు రచిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్న కమలం పార్టీ.. గెలుపు గుర్రంగా ఎవరిని బరిలోకి దించుతుందన్న ఆసక్తి కంటిన్యూ అవుతోంది..!

## జూబ్లీహిల్స్ అభ్యర్థి ఎంపిక..

## నివేదిక ఇవ్వాలని మంత్రులకు సీఎం సూచన


**హైదరాబాద్:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. దీనిపై నివేదిక ఇవ్వాలని ముగ్గురు మంత్రులకు ఆయన సూచించారు. తాజా రాజకీయ పరిస్థితులను వివరిస్తూ.. నివేదికలో అభ్యర్థుల



పేర్లు, వివరాలు ఉండాలని పేర్కొన్నారు. గెలుపు గుర్రాన్ని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నిలబెట్టాలన్న కోణంలోనే నివేదిక ఉండాలని సీఎం పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికశాతం స్థానాలను కైవసం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ అంశంలో ఇన్‌ఛార్జ్ మంత్రులతోపాటు ఎంపీల భాగస్వామ్యంతో వెళ్లాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా సమావేశమై ఈ అంశంపై చర్చించారు.

# కేసీఆర్‌కు రైతుకు ఉన్నది పేగు బంధం.. కాంగ్రెస్‌కు ఉన్నది కేవలం ఓటు బంధం

**హైదరాబాద్:** కేసీఆర్ పాలన గురించి నోరు పారేసుకునే వారికి జాతీయ నేర గణాంక విభాగం నివేదిక చెప్పుపెట్టు సమాధానమని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. 2014లో రైతు ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉన్న తెలంగాణ నేడు 14వ స్థానానికి పరిమితమైందన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నదాతల ఆత్మహత్యలు రికార్డు ఉస్థాయిలో 95.84 శాతం తగ్గాయని చెప్పారు. రైతును రాజును చేయాలన్న కేసీఆర్ సంకల్పానికి, చేసిన నిర్విరామ కృషికి వచ్చిన ఫలితమని చెప్పారు. కేసీఆర్‌కు రైతుకు ఉన్నది పేగు బంధం, ఆత్మ బంధం అయితే.. కాంగ్రెస్‌కు ఉన్నది కేవలం ఓటు బంధం మాత్రమేనని విమర్శించారు. '2014లో 1347 రైతు ఆత్మహత్యలు నమోదు కాగా, 2023 నాటికి 56కి తగ్గుదల. 2014లో రైతు ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉన్న తెలంగాణ నేడు 14 వ స్థానికి పరిమితం. 2023లో దేశవ్యాప్తంగా 10,786 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోగా అందులో తెలంగాణ వాటా కేవలం 0.51 శాతం. 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నదాతల ఆత్మహత్యలు



రికార్డు స్థాయిలో 95.84 శాతం తగ్గుదల. ఇవి మాటలు కాదు, కేసీఆర్ తిరగరాసిన రికార్డులు, కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్న వాస్తవాలు. రైతును రాజు చేయాలన్న కేసీఆర్ సంకల్పానికి, వారు చేసిన నిర్విరామ కృషికి వచ్చిన ఫలితం ఇదంతా! స్వరాష్ట్రంలో ఒక్కో పథకంతో వ్యవసాయరంగానికి జీవం పోశారు. సాగును బాగు చేశారు. రుణమాఫీతో రైతన్నకు ధీమా దొరికింది. రైతు బంధు బంధువు అయ్యింది. రైతు బీమా కొండంత భరోసా ఇచ్చింది. 24 గంటల ఉచిత విద్యుత్తు వెలుగులు నింపింది. పంట కొనుగోళ్లతో ప్రోత్సాహం అందింది. కాళేశ్వరం ప్రాజెక్టుతో సాగునీటి గోస తీరింది. మిషన్ కాకతీయతో చెరువుల పునరుద్ధరణ జరిగింది. భూగర్భ జలాలు ఉబికి బీడు భూములను పంట పొలాలుగా మార్చింది. ఉమ్మడి పాలనలో నిత్య దుర్భిక్షం, సాగు విధ్వంసం, వలసల దురవస్థ, ఆత్మహత్యల దౌర్భాగ్యం.. తెలంగాణ. స్వరాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులతో సుజలమై, ధాన్యపురాశులతో సుఫలమై, సాగుభూమి సస్యశ్యామలమై.. కేసీఆర్ పాలనలో విరాజిల్లింది తెలంగాణ. తెలంగాణను అన్నంగిన్నెగా దేశానికే ఆదర్శంగా నిలిపింది కేసీఆర్. ఆత్మహత్యల తెలంగాణను, అన్నపూర్ణగా మార్చింది కేసీఆర్. కేసీఆర్ పాలన గురించి నోరు పారేసుకునే వారికి ఇది చెంపపెట్టు సమాధానం. కేసీఆర్ కు రైతుకు ఉన్నది పేగు బంధం, ఆత్మ బంధం అయితే.. కాంగ్రెస్ కు ఉన్నది కేవలం ఓటు బంధం.' అని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

# స్థానిక సమరానికి పార్టీలు రెడీ

-**మొదటిపేజీ తరువాయి**

సాగనున్నాయి. మొదటగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, ఆ తర్వాత సర్పంచ్ ఎన్నికలు జరగనుండటంతో నెలన్నర పాటు గ్రామాల్లో ఎన్నికల వాతావరణం కనిపించనుంది. ఆ తర్వాత మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు కూడా నిర్వహించే అవకాశం ఉంది. దీంతో రాజకీయ పార్టీలన్నీ విమర్శలు, ప్రతి విమర్శలకు కత్తులునూరుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీకి కొంత మేర కలసివ స్తాయి. చేసిన అభివృద్ధి, సంక్షేమంతో పాటు భవిష్యత్‌లో చేయాల్సిన పనులు చెప్పుకోవడానికి అధికార పక్షానికి అవకాశం ఉం టుంది. ఇక ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వ వైఫల్యాలు, అమలుకాని ఎన్నికల హామీలపై ప్ర భుత్వాన్ని ప్రశ్నిస్తూ ఇరుకునపెట్టే ప్రయత్నం చేస్తుంటాయి. అధికార కాంగ్రెస్ పార్టీ, స్థానిక ఎన్నికల్లో విజయం సాధించేందుకు పటిష్టమైన ప్రణాళికలు రచిస్తున్నది. ఒక వైపు పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతానికి చర్యలు తీసుకుంటూనే మరో వైపు బీఆర్ఎస్, బీజేపీపైన విమర్శల జోరు పెంచు తోంది. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాళేశ్వరం, ఫార్ములా ఈ కారు రేసులో అవినీతి జరిగిందని, విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. బీఆర్ఎస్ హయాంలో రూ. లక్ష కోట్లకు పైగా అవినీతి జరిగిందని విమర్శలతో పాటు బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తోంది. పార్టీ అధికారంలోకి వచ్చాక అమలుచేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రచారాస్త్రాలుగా మల్చుకోవాలని భావిస్తున్నది. ప్రధానంగా రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న వరికి రూ. 500 బోనస్ , ధరణి స్థానంలో భూమాత పోర్టల్ తీసుకురావడం వంటి అంశాలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రభావం చూపుతాయని అధికార కాంగ్రెస్ పార్టీ అం చనా వేస్తున్నది.దీంతోపాటు ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత గృహవిద్యుత్, రూ. 500 లకే గ్యాస్, రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ వంటి అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయించింది. అంతేకాకుండా గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన, ఫోర్త్ సిటీకి ఫౌండేషన్, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య అభివృద్ధి, మూసీ నదీ ప్రక్షాళన, ఇం టిగ్రేటెడ్ స్కూల్స్ వంటి కార్యక్రమాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్తామని కాంగ్రెస్ నేత లు చెబుతున్నారు.ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని కూడా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయిం చారు. అయితే యూరియా సమస్యపై క్షేత్రస్థాయిలో కొంతమేర వ్యతిరేకత వచ్చినప్ప టికి.. కేంద్రంతో ఎప్పటికిప్పుడు సంప్రదింపులు నిర్వహించి యూరియా సమస్యను చాలా వరకు పరిష్కరించినట్టు భావిస్తున్నారు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ కూడా పార్టీ శ్రేణులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూనే ఉంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా సమస్యలపై నిరంతరం క్షేత్రస్థాయిలో ఉంటూ పార్టీ కేడర్‌కు దిశానిర్దేశం చేస్తోంది. బీఆర్ఎస్ అధికారం కోల్పోయాక .. ఆ తర్వాత వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క ఎంపీ సీటు గెలుచుకోకపోవడంతో కొంతకాలం స్థబ్దతగా ఉన్నప్పటికి.. ఇప్పుడు ప్రభు త్వంపై విమర్శలు జోరు పెంచింది.ప్రభు త్వం తీసుకొచ్చిన హైడ్రాతో పేదల బతుకులు ఆగమైనాయని, యూరియా కొరతను తీర్చడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని క్షేత్ర స్థాయిలో ఆందోళలను చేపడుతూ పార్టీలో మరింత కదలిక తీసుకొచ్చే ప్రయ త్నం చేస్తున్నారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గజ్వేల్‌లోని తన వ్యవసాయ క్షేత్రం నుంచే పార్టీ శ్రేణులను ఎన్నిక లకు సన్నద్ధం చేస్తున్నారు.ఇక కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు పార్టీ ముఖ్య నేతలు నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తు న్నారు. తద్వారా పార్టీ శ్రేణులను పనిలో పెడుతున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేయడంలో ప్రభుత్వం విఫలమైందని 'బాకీ కార్డు' పేరుతో వినూత్న కార్యక్ర మాన్ని బీఆర్ఎస్ చేపట్టింది. యూరియా కొరతతో రైతులు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, అది తమకు స్థానిక సం స్థల ఎన్నికల్లో కలిసి వస్తుందనే అభిప్రాయం తో గులాబీ నేతలున్నారు. లోకల్‌బాడీ ఎన్నికల్లో ఈసారి సత్తా చాటాలని కమల దళం ఉవ్విళ్లూరుతోంది. ఎన్నికల హామీలు నేరవేర్చడం, ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా బీజేపీనే అంటూ ఆ పార్టీ నేతలు చెప్పుకుంటున్నారు. గ్రామాల్లో యువత మెజార్టీగా బీజేపీనే ఆదరిస్తున్నారని, పంచాయతీల్లో మెరుగైన స్థానాలు వస్తాయనే అంచనాతో ఉన్నారు. 20 నెలల కాంగ్రెస్ పాలనలో గ్రామాలకు చేసిందేమి లేదని, ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు కేంద్ర వాటా ఉందన్న విషయాన్ని ప్రజలకు వివరించనున్నారు. వీటితో పాటు జాతీయ రహదారులు, కేంద్రం నిధులతోనే జాతీయ ఉపాధి హామీ పనుల వంటివి అమలవుతున్నాయనే విషయాన్ని ప్రజలకు వివరించాలనే ఆలోచనతో ఉన్నారు. అసెంబ్లీలో 8 మంది ఎమ్మెల్యేలతో పాటు 8 మంది ఎంపీలు కూడా ఉన్నందున ఆయా నియోజక వర్గాల్లో బీజేపీకి అనుకూల పవనాలు వీస్తాయని ఆ పార్టీ నాయకులు ఆశిస్తున్నారు.స్థానిక ఎన్నికల్లో టికెట్ సాధించేందుకు ప్రధాన పార్టీలకు చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలు తమ ప్రయత్నాలను స్పీడప్ చేశారు. రాష్ట్ర పార్టీ ముఖ్య నేతల దగ్గర లాబీయింగ్ పెరిగినట్టు తెలుస్తున్నది. రిజర్వేషన్ల ప్రకారం తమకు కలిసి వచ్చే ఆయా సామాజికవర్గాల నేతలు టికెట్లపై తమ వాదనలు పార్టీ ముఖ్యుల దగ్గర వినిపిస్తూ టికెట్లు తమకే ఇవ్వాలని విజ్ఞప్తులు చేసుకుంటున్నారు. రిజర్వేషన్ల ద్వారా ఈసారి జనరల్ స్థానాలు తగ్గడంతో ఆ సీట్లపై భారీఎత్తున ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ప్రధానంగా అధికార పార్టీలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ బంధువులు, వారసులను రంగంలోకి దింపేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు గ్రామాల్లో పట్టున్న నాయకులను బరిలో దింపాలనే ఆలోచనతో ఉన్నారు. అన్ని పార్టీలకు చెందిన ఆశావాహులు మాత్రం గ్రామాల్లో వివిధ కార్యక్రమాలకు హాజరవుతూ గత కొన్ని నెలలుగా హడావుడి చేస్తున్నారు.

# కొత్తవారికే సీట్లా... రిజర్వేషన్లతో తారుమారైన లెక్కలు

**నిజామాబాద్ :** ఫ్పుడు ఎప్పుడు అని ఎదురు చూసిన ఎన్నికల సైరన్ మోగింది. స్థానికం సమరానికి సన్నద్ధం కావాలని ఎన్నికల కమిషన్ పిలుపునిచ్చింది. మరోవైపు పంచా యతీ పోరుకు పట్టుదలతో కృషి చేయాలని ఆయా పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. పంచాయతీ పోరుతో పల్లెల్లో ఎన్నికల వేడి కాస్తుంది. నువ్వా నేనా అనే రీతిలో పోటీదారులు సమరానికి సై అంటున్నారు.జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలను రెండు విడతలుగా నిర్వహించగా, పంచాయతీ ఎన్నికలను మూడు విడుత లగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లకు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర, జిల్లా అధికార యంత్రాంగం అప్పుడే ఎన్నికల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. సమీక్షలు సమావేశాలతో కలెక్టర్ స్థాయిని మొదలుకొని డివిజన్ స్థాయి అధికారుల వరకు బిజీగా ఉన్నారు.ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్లు కొందరి ఆశావా వులకు నిరాశ మిగిల్చాయి. ఈ దఫా ఎన్నికల్లో తామే పోటీగా ఉంటామని భావించిన వారికి రిజర్వేషన్లు 'నో' అనే దిబ్బ కొట్టాయి. జనాభా గణాంకాల ప్రకారం ఈ దఫా ఎన్నికలు అనూహ్య రీతిలో రిజర్వేషన్లు మారిపోయాయి. ఈసారి స్థానికం ఎవరికి అనుకూలంగా ఉంటుందన్న చర్చ జోరుగా సాగుతోంది. మరోవైపు కమలనాథులు సైతం ప్రధాని మోదీ చరిష్మాతో అనుకూలమైన చోట్లల్ల పాగా వేసే ప్రయత్నం చేస్తు న్నారు. గత మాసం రోజుల నుండి ఎన్నికల నగరా కోసం వేచి చూసిన వాళ్లంతా ఎన్నికల కమిషన్ నుండి సైరన్ మోగడంతో పలు పార్టీలు తమ పంతాను మొదలుపెట్టాయి. రాష్ట్రవ్యాప్తం గా 565 జెడ్పిటిసి స్థానాలు, 5749 ఎంపీటీసీ స్థానాలకు గాను రెండు విడతలుగా ఎన్నికలు జరగనున్నాయి. అలాగే మూడు విడతలుగా పంచాయతీ పోలింగ్ జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా పంచాయితీ ఎన్నికల్లో 81,65,894 మంది పురుష ఓటర్లు ఉండగా, 85 లక్షల 36,770 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. మరో 54 ఇతరుల ఓటర్లు ఉండగా, ఒక కోటి 67 లక్షల 3165 మంది ఓటర్లు పంచాయతీ పూర్ లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరి అనుగ్రహాన్ని పొంది విజేతలుగా నిలిచేందుకు అభ్యర్థులు రంగంలోకి దిగనున్నారు.ఇప్పటికే కాంగ్రెస్ బి ఆర్ఎస్, బిజెపి, సిపిఐ సిపిఎం పార్టీలు సమర్థులైన అభ్యర్థుల వేటలో నిమగ్నులై ఉన్నారు. ఆయా ప్రాదేశిక నియోజకవర్గం స్థాయిలో ప్రజల్లో ఎవరెవరికి పట్టుంది అన్న విషయాలను పరిగణలో తీసుకొని వారిని అభ్యర్థు లుగా రంగంలోకి దింపేందుకు మూడు పార్టీల నేతలు సమాలోచనలు చేస్తున్నారు.ఇప్పటికే జెడ్పిటిసి ఎంపీటీసీ, ఎంపీపీ స్థానాలకు రిజర్వేషన్లను ఎన్నికల కమిషన్ ప్రకటించింది. దీంతోపాటు సర్పంచులకు వార్డు మెంబర్ల స్థానాలకు రిజర్వేషన్లు ప్రకటించింది. కామారెడ్డి జిల్లాలో బాన్సువాడ జెడ్పిటిసి స్థానం బీసీకి కేటాయించగా, భిక్కనూర్ బీసీకి కేటాయించారు. బిబిపేట్ బీసీ మహిళకు రాగ, బిచ్కుంద అన్ రిజరవ్డ్ కు, బీర్కూర్ అన్ రిజర్వుడుకు కేటాయించారు.దోమకొండ అన్ రిజరవ్డ్ మహిళకు దక్కగా, డోంగ్లి షెడ్యూల్ క్యాస్ట్ మహిళకు, గాంధారి బిసి మహిళకు కేటాయించారు. కామారెడ్డి ఎస్సి కి కేటాయించగా, లింగంపేట్ బీసీకి కేటాయించారు, మాచారెడ్డి ఎస్టి మహిళకు, మద్నూర్ బీసీ సామాజిక వర్గానికి దక్కింది. మహమ్మద్ నగర్ బీసీ మహిళకు వెళ్లగా, నాగిరెడ్డిపేట్ ఎస్సీ మహిళకు రిజర్వ్ అయింది. నస్రుల్లాబాద్ అన్ రిజర్వుడు గా కేటాయించగా, నిజాంసాగర్ బీసీ మహిళకు కేటాయించారు.పాల్వంచ బిసి వర్గానికి పోగా, పెద్ద కొడపుగల్ బీసీకి కేటాయించారు. పిట్లం అన్ రిజర్వుడు మహిళకు కేటాయించగా, రాజంపేట ఎస్టి కి దక్కింది. రామారెడ్డికి బీసీ మహిళకు, సదాశివ నగర్ అన్ రిజర్వుడు మహిళకు కేటాయించారు. తాడ్వాయి అన్ రిజర్వుడు కాగా, ఎల్లారెడ్డికి అన్ రిజర్వుడు మహిళలకు కేటాయించారు . జడ్పిటిసి స్థానాలతో పాటు మండల పరిషత్ అధ్యక్షుల స్థానాల రిజర్వేషన్లు కూడా ఎన్నికల కమిషన్ రిజర్వేషన్లను ప్రకటించింది.బాన్సువాడ బిక్కనూర్ బీసీలకు కేటాయించగా, బిబిపేట్ బీసీ మహిళకు బిచ్కుంద అన్ రిజరవ్డ్ మహిళకు, బీర్కూర్ అన్ రిజరవ్డ్ మహిళకు, దోమకొండ అన్ రిజర్వుడు , డోంగ్లి ఎస్సీ మహిళకు, గాంధారి బీసీకి కేటాయించారు. జుక్కల్ ఎస్సీకి, కామారెడ్డి ఎస్టీ మహిళలకు, లింగంపేట్ బీసీకి వర్గానికి దక్కింది. మాచారెడ్డి ఎస్ టి మహిళ కు రాగా, మద్నూర్ బీసీ కి వెళ్ళింది. మహమ్మద్ నగర్ బిసి మహిళకు, నాగిరెడ్డిపేట్ ఎస్సీకి కేటాయించారు.నస్రుల్లాబాద్ అన్ రిజరవ్డ్ మహిళకు, నిజాంసాగర్ బీసీ మహిళకు కేటాయించగా పాల్వంచ బిసి మహిళ ఖాతాలోకి వెళ్ళింది. పెద్ద కోడప్గల్ బిసి మహిళకు, పిట్లం అన్ రిజర్వ్ కేటాయించగా, రాజంపేట ఎస్టికి కేటాయించారు. రామారెడ్డికి బీసీ మహిళకు సదాశివ నగర్ కు అన్ రిజర్వుడు కేటాయించగా, తాడ్వాయికి అన్ రిజర్వ్ మహిళకు, ఎల్లారెడ్డి అన్ రిజర్వుడుకు కేటాయిస్తూ ఎన్నికల కమిషన్ రిజర్వేషన్లను ప్రకటించింది.గత ఏడాదికాలంగా చాలా చోట్లలో తామే జడ్పిటిసిలుగా, సర్పంచులుగా పోటీలో నిలిచి గెలుపొందుతామని ఆశతో ఆయా ప్రాంత ప్రజలను మచ్చిక చేసుకునేందుకు పెద్ద మొత్తంలో ఖర్చు చేసుకున్నారు. ఆలయాలకు విరాళాలు ఇవ్వడం, పర్వదినాల్లో అన్నదానాలు పెట్టడం, సమస్యల్లో ఉన్నవారికి ఆర్థికంగా ఆదుకోవడం, పెళ్లిళ్లకు ఇతరత్రా కార్యక్రమాలకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు ఆశావాహులు లక్షల్లో ఖర్చు చేసుకున్నారు.ప్రస్తుతం రిజర్వేషన్ల దెబ్బ వారి ఆలోచనలు బెడిసి కొట్టింది. సామాజిక వర్గం ప్రకారం పురుషులకు రిజర్వ్ అవుతాయి అనుకున్న స్థానాలు మహిళలకు రిజర్వు కావడం, బీసీ వర్గానికి దక్కుతాయనుకున్న ప్రాంతాలు ఎస్సీ కోటాలోకి వెళ్లిపోవడం, తమ వర్గానికి వస్తాయనుకున్న ప్రాదేశిక నియోజకవర్గం జనరల్ గా రిజర్వ్ కావడంతో వారి ఆశలపై రిజర్వేషన్లు నీళు చల్లాయి. ఇంతకాలం తమ తమ స్థానాల్లో పట్టు సాధించి అభ్యర్థులుగా ఉంటాం అనుకున్న వారు పోటీకి దూరం కాగా బరిలోకి దిగేందుకు ముందుకు వస్తున్నాయి. ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని వారు కూడా ఈసారి స్థానికం పంచాయతీ పోరులో అభ్యర్థులుగా నిలబడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రజా సమస్యలు, సామాజిక స్పృహ, ప్రగతి అనే అంశాలపై ఏమాత్రం అవగాహన లేని వారు కూడా రిజర్వేషన్ల ప్రక్రియతో ఎన్నికల్లో నిలబడే ఛాన్స్ వచ్చింది.వారిని బరిలోకి దింపి గెలిపించుకోవాలన్న తహతహ ప్రధాన పార్టీ నేతలు తొలగిసలాడుతోంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల్లో స్థానిక సమరం ఈసారి వాడి వేడిగా సాగనుంది.

## మాదంతా ఖాకీ బుక్.. పింక్ బుక్ తెలీదు




-**మొదటిపేజీ తరువాయి**

ఖాళీలు ఉన్నాయని.. ఆ నియామకాలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. బేసిక్ పోలీసింగ్‌తో సాంకేతికతను ఉపయోగించుకుని మరింత సమర్థవంతంగా పని చేస్తామని డీజీపీ తెలిపారు.

**మావోయిస్టులు.. ఆ భయం వద్దు..**

మావోయిస్టు పొలిట్ బ్యూరో మల్లోజుల వేణు గోపాల్ ఇటీవల ఒక ప్రకటన రిలీజ్ చేశారని.. బయటకు రావడానికి, ఆయుధాలు వదిలి పెట్టడానికి నిర్ణయం తీసుకున్నా మంటూ ప్రకటన విడుదల చేశారన్నారు. జనరల్ సెక్రటరీ బసవరాజు ఉన్నపుడే ఆ నిర్ణయం జరిగిందని వేణుగోపాల్ ప్రకటనలో పేర్కొన్నారని చెప్పారు. వేణుగోపాల్ ఇచిన స్టేట్‌మెంట్‌ను జగన్ ఖండించారని.. ప్రజా పోరాట పంథా సక్సెస్ అవల్లేదని మావోయిస్టులే అంటున్నారని డీజీపీ వెల్లడించారు. పోలీసులు వేధిస్తారని భయం లేకుండా ఎలాంటి సంశయం లేకుండా మావోయిస్టుల జన జీవన స్రవంతిలోకి రావాలని విజ్ఞప్తి చేశారు. చాలా మంది ఇప్పటికే పార్టీ నుంచి బయటకు వస్తున్నారని.. రీసెంట్ సెంట్రల్ కమిటీ మెంబర్ కవితక్క కూడా లొంగిపోయారన్నారు. మావోయిస్టులతో తమకు ఇక్కడ సమస్య లేనప్పుడు వాళ్ళతో చర్చలు అనవసరమని చెప్పారు.

**పూర్తి సహకారం...**

సైబర్ సెక్యూరిటీ, ఈగల్ టీంలకు పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. బేసిక్ పోలీసింగ్ – విజువల్ పోలీసింగ్ మానిటరింగ్ సిస్టమ్ ఇంప్రూవ్ చేస్తామన్నారు. 'మాకు ఉన్నదంతా ఖాకీ బుక్.. మాకు పింక్ బుక్ గురించి తెలియదు. ఇతరుల వ్యక్తిత్వ హనానికి పాల్పడేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడితే చర్యలు తీసుకుంటాం' అంటూ నూతన డీజీపీ శివధర్ రెడ్డి హెచ్చరించారు.

**స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థంగా నిర్వహిస్తాం**

రాష్ట్రంలో పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరగా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరతామని నూతన డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. మాకు బలమైన జట్టు ఉంది. క్షేత్రస్థాయిలో సాంకేతికతను వినియోగించుకుంటాం. పోరాట మార్గం వీడేందుకు సిద్ధమని ఇటీవల నక్సల్స్ నేత లేఖ రాశారు. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని వారిని కోరుతున్నాం. మావోయిస్టుల సిద్ధాంతాలు ఆచరణలో విఫలమయ్యాయని భావిస్తున్నాం. లొంగిపోయిన వారికి అన్ని రకాలుగా అండగా ఉంటాం. రాష్ట్రంలో పోలీసుస్టేషన్ల సంఖ్య కంటే పోలీసుల్లో నైపుణ్యాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటాం. పోలీసు శాఖ ప్రత్యేక విభాగాల్లోని ఖాళీలను నిపుణులతో భర్తీ చేస్తాం" అని డీజీపీ తెలిపారు.


## గెలుపే లక్ష్యం..

-**మొదటిపేజీ తరువాయి**

నియోజకవర్గంలో ఎప్పటికప్పుడు పార్టీ తరుపు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బూత్ లెవల్ కమిటీలను ఏర్పాటు చేసుకుని చాపకింద నీరులా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాషాయ దళం క్యాంపెయినింగ్ కొనసాగిస్తోంది. ఇప్పటి వరకు చేపట్టిన కార్యక్రమాలు, ఇక ముందు అనుసరించాల్సిన వ్యూహాలపై మానిటరింగ్ కమిటీతో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రాంచందర్ రావు అత్యవసర భేటి అయ్యారు. బూత్ లెవల్ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలతో పాటు కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలతో మమేకమయ్యేలా కార్యక్రమ్నాల చేపట్టాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఓటర్ నాడీ తెలుసుకుని అందుకు తగ్గట్లు ప్రణాళికలు రచించుకుంటున్నారు. ముఖ్యంగా బీజేపీ తరపున అభ్యర్థి ఎవరన్నదానిపై పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతోంది. టికెట్ కావాలంటూ ఇప్పటి వరకు రాష్ట్ర నాయకత్వానికి వచ్చిన వినతులపైనా చర్చించినట్లు తెలుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన హైదరాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి తనకే మళ్లీ అవకాశం ఉంటుందన్న గట్టి ధీమాతో ఉన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా అన్ని కార్యక్రమాలు నియోజకవర్గంలో ఆయనే చూసుకుంటున్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సపోర్ట్ తనకే ఉంటుందని, టికెట్ పక్కా లంకలకే అన్న ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది. మరోవైపు జూబ్లీహిల్స్ బీజేపీ టికెట్ రేసులో లంకల దీపక్ రెడ్డి తర్వాత బలంగా వినిపిస్తున్న పేర్లు కీర్తి రెడ్డి, ఆకుల విజయ, వీరపనేని పద్మ. ఈ ముగ్గురు మహిళా కోటాలో తమకు అవకాశం ఇవ్వాలని అడుగుతున్నారు. కీర్తిరెడ్డి గతంలోనూ జూబ్లీహిల్స్ టికెట్ ఆశించారు. కిషన్ రెడ్డి అనుచర వర్గం కావడం, ఆర్థికంగా బలంగా ఉండటం, మహిళా కేటగిరీ ఆమెకి కలిసి వస్తుందని అనుకుంటున్నారు. ఇప్పటికే ఆమె తన మనసులోని మాట రాష్ట్ర నాయకత్వం ముందు పెట్టినట్లు తెలుస్తోంది. టికెట్ ఆశిస్తున్న మరో మహిళా నేత ఆకుల విజయ. రాష్ట్రంలో బీసీ చూట్టే రాజకీయం నడుస్తున్న వేళ జూబ్లీహిల్స్‌లో బీసీలకు అవకాశం ఇవ్వాలనే అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారు. ఆకుల విజయ బీసీ మహిళ. గతంలో మహిళా మోర్చా అధ్యక్షురాలిగా పనిచేయడం, రాష్ట్ర నేతల్లో కొద్దిమంది మద్దతు ఉండటంతో టికెట్ ఇస్తారన్న ఆశలు పెట్టుకున్నారు. అధికార కాంగ్రెస్ బీసీని బరిలోకి దించాలని చూస్తోందని.. బీజేపీ నుంచి కూడా బీసీనైన తనకు సీటు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. మరో బీజేపీ మహిళా నేత వీరపనేని పద్మ కూడా టికెట్ ఇస్తే పోటీ చేస్తానంటూ రిక్వెస్ట్ పెట్టుకున్నారు. మొత్తంగా ఓ వైపు జూబ్లీహిల్స్ లో గెలుపుకోసం వ్యూహాలు రచిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్న కమలం పార్టీ.. గెలుపు గుర్రంగా ఎవరిని బరిలోకి దించుతుందన్న ఆసక్తి కంటిన్యూ అవుతోంది..!

## నీటి సంపులో పడి ఓ మహిళ మృతి..

**రాజేంద్రనగర్,అక్టోబర్ 01(సూర్యరేఖ)** ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి ఓ మహిళ మృతి చెందిన సంఘటన మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బుధవారం సాయంత్రం లక్ష్మీగూడ వాంబే కాలనీలో జరిగింది.వివరాలు ఈ విధంగా ఉన్నాయి... లక్ష్మీగూడ వాంబేకాలనీకి చెందిన రాములు భార్య అనిత (48) ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి మరణించింది.మైలార్ దేవ్ పల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.అనిత మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు."




## రోడ్లపై నిర్లక్ష్యంగా ఎండబోసిన మొక్కజొన్నలు..





నిజాంపేట,అక్టోబర్1(సూర్యరేఖ) మండల పరిధిలోని కల్వకుంట గ్రామం శివారులో రోడ్డుపై మొక్కజొన్నలు ఎండబోయడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో ధాన్యం కుప్పలతో ద్విచక్ర వాహనదారులు కిందపడే మరణించిన సంఘటనలను ఎన్నో జరిగాయి. అయినా రైతులు మాత్రం నిర్లక్ష్యంగా మొక్కజొన్నలు ఎండబోయడం ప్రమాదకరమని, తెలిసిన రోడ్లపై ఎండ పోసి వాహనదారులకు ఇబ్బందులు గురి చేస్తున్నారు.రోడ్లపై ధాన్యం ఎండపెట్టే వారిపై చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుచున్నారు.

## 45 రోజుల నుండి అలుగు పారుతున్న మల్కా చెరువు..




నిజాంపేట,అక్టోబర్1(సూర్యరేఖ) మండల కేంద్రంలో మల్కా చెరువు 45 రోజుల నుండి అలుగు పారుతుంది.ఈ సంవత్సరం భారీ వర్షాలు కురవడంతో నెలరోజుల నుండి చెరువు అలుగు పారడం ఇదే మొదటిసారి కావడం విశేషం..గత 20 సంవత్సరాల క్రితం కురిసిన వానలు మళ్ళీ ఇప్పుడు చూస్తున్నామని రైతులు అంటున్నారు.దీపావళి వరకు చెరువు అలుగు పారడం జరుగుతుందని ఈ యాసంగి పంటలు కూడా సమృద్ధిగా పండుతాయని రైతులు వారి సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఏసిపి మునావర్,సిఐ సునీల్



నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్01(సూర్యరేఖ) కార్వాన్ మరాఠా బస్తీ ప్రాంతంలోని మహిమాన్విత తుల్జా భవాని ఆలయంలో దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గమాత మండపానికి ఏసిపి మునావర్,సిఐ సునీల్ పోలీస్ సిబ్బందితో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి,అమ్మవారి కృపకు పాత్రులైనారు.ఈ సందర్భంగా తుల్జాభవాని ఆలయ చైర్మన్ పరమేష్ తాండేకర్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజేందర్ యాదవ్,రవీందర్,ల బృందం అధికారులను మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, అమ్మవారి సేవకులు మోహన్ రాజు,గులాబ్ భాయి మాలతి భాయ్,లలితా బాయ్,తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా పిప్పడుపల్లి మోహన్ ఏకగ్రీవంగా ఎన్నిక..





అందోల్,అక్టోబర్01 (సూర్యరేఖ) బీఎస్పీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా పిప్పడుపల్లి మోహన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.బీఆర్ఎస్ పార్టీకి స్వస్తి చెప్పి బహుజన సమాజ్ పార్టీలో క్రియాశీలతంగా పనిచేస్తున్నాడు.మండల పార్టీ అధ్యక్షునిగా అందోల్ నియోజకవర్గం ఇంచార్జిగా నియామకం అయ్యాడు.జిల్లా ఇంచార్జిగా ఉన్న అతనికి బహుజనుల కోసం చేస్తున్న ఉద్యమాలను గుర్తించి సంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా నియమించింది. బహుజన సమాజ్ పార్టీ అధిష్టానం ఇచ్చిన బాధ్యతను తన కర్తవ్యంతో నిర్వహించి పేద ప్రజలే అండగా బడుగు బలహీన వర్గాల కోసం సబ్బండా వర్గాలకు బహుజన బిడ్డలను రాజ్యాధికారం దిశగా వచ్చే ఎన్నికల్లో సత్తా చూపించేలా గ్రామ గ్రామాలలో బీఎస్పీ జెండాను ఎగరావేస్తానని దిమా వ్యక్తం చేశారు. అలాగే తనపై నమ్మకంతో ఇచ్చిన జిల్లా అధ్యక్షునిగా నిబద్ధతో పనిచేస్తానని చేస్తానని తెలిపారు.

## రామ్ లీలా ఉత్సవాలకు బెల్లంపల్లిలో పటిష్ట బందోబస్తు..



బెల్లంపల్లి,అక్టోబర్ 01(సూర్యరేఖ)అక్టోబర్2న బెల్లంపల్లి తిలక్ స్టేడియం మైదానంలో నిర్వహించనున్న రామ్ లీలా కార్యక్రమానికి పోలీసులు విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ప్రతి సంవత్సరం ఉత్సవానికి వేలాది మంది భక్తులు, ప్రేక్షకులు హాజరవుతారని,అంచనా వేయడంతో ఈసారి మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు సీఐ శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ...ప్రజలు ఎటువంటి అసౌకర్యం లేకుండా కార్యక్రమాన్ని ఆనందించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని,ముఖ్యంగా శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. కార్యక్రమానికి వచ్చే ప్రతి ఒక్కరు పోలీసులు సూచించే మార్గదర్శకాలను పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కాంటా చౌరస్తా నుంచి కన్నాలబస్తి ఫ్లైఓవర్ వరకు వాహనాల రాకపోకలు పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు.ట్రాఫిక్ సమస్యలు రాకుండా ప్రత్యేకంగా డైవర్షన్లు ఏర్పాటు చేశామని వివరించారు.అదేవిధంగా కార్యక్రమం ముగిసిన అనంతరం ప్రజలు సులభంగా బయటకు వెళ్లేందుకు మూడు గేట్ల ద్వారా నిష్క్రమణ సదుపాయం కల్పించామని చెప్పారు.రామ్ లీలా ఉత్సవాలు అంగరంగ వైభవంగా,సంప్రదాయబద్ధంగా జరుగుతాయని పేర్కొంటూ,ప్రతి ఒక్కరు శాంతి భద్రతలను కాపాడే విధంగా సహకరించాలని సీఐ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

## ఈ ఊర్లో పుట్టడమే మేము చేసుకున్న శాపమా?..

ఎల్లోయ్ ప్రసాద్ ఆవేదన..



అందోల్,అక్టోబర్01 (సూర్యరేఖ) మా గ్రామాల్లో ఎస్సీ రిజర్వేషన్లు ఎప్పుడూ రావా.. అసలు వస్తాయా లేదా అని రాయికోడ్ మండలం మండలంలోని మహబాత్పూర్ గ్రామాల్లోని ఎల్లోయి ప్రసాద్ అనుమానం వ్యక్తం చేశారు. అధికారులు నిర్లక్ష్యంతో ఈ గ్రామాలు ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు ఎస్సీ రిజర్వేషన్లు రాకపోవడం గమనార్హం.ఏ లెక్కలు చూసి గ్రామంలో ఎస్సీ రిజర్వేషన్లు కల్పించడం లేదని అధికారుల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ గ్రామాల్లో పుట్టడమే మేము చేసిన తప్పా..మా గ్రామంలో 220 మంది దళితులు ఉన్న ఒక్క ఎస్సీ వార్డు మెంబర్ కూడా రిజర్వేషన్ రాకపోవడం విడురంగా ఉందని ఎల్లోయ్ ప్రసాద్ వాపోతున్నారు.రాజకీయాల్లో ముందుకు రావాలని మాకు ఎంతో ఆశగా ఉంది.అయితే గ్రామాల్లో ఒక్క అనుకూలమైన రిజర్వేషన్లు రాకపోవడంతో రాజకీయం అంటేనే నిరాశకు గురవుతున్నాం..మా గ్రామంలో సర్పంచ్ పోటీలో పాల్గొనే అవకాశం లేదా..!అసలు మా ఊరిలో దళితులు రాజకీయం చేసేందుకు అర్హులు కారా.?గ్రామాల్లో రాజకీయం చేయాలని ఎంతో ఆశ ఉన్నప్పటికీ రిజర్వేషన్ సహకరించక పోవడంతో ఏం చేయలేకపోతున్నాం.. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మా గ్రామంలో ఎస్సీ రిజర్వేషన్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.లేదంటే ఎలక్షన్స్,ను బైకాట్ చేస్తామని మహబాత్పూర్ గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేశారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన మహమ్మద్ ఇమ్రాన్ బీసీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సాబియా బేగం



అందోల్,అక్టోబర్01(సూర్యరేఖ) విజయానికి చేరుక దుర్గామాత ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో సంతోషంగా ఉండాలని,తెలంగాణ బతుకమ్మ పండుగ,దసరా పండుగను ప్రేమానురాగాలను పంచుకుంటూ పగలు ప్రతీకారాలు మరిచిపోయి మనమంతా ఒకటే అలాయ్ బలై తీసుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలియజేయాలి.తొమ్మిది రోజులు నవరాత్రులు పూర్తిచేసుకుని దశమి రోజు జరుపుకునే పండుగనే దసరా పండుగని,తెలంగాణలో అత్యధిక ప్రాధాన్యత ఉన్న పండుగ దసరా పండుగ మా హిందూ సోదరులందరికీ మహమ్మద్ నజీర్ అలియాస్ ఇమ్రాన్ బీసీ,మైనార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,సబియా బేగం దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ ఎంమ్మెల్సీ ఎం.ఎస్ ప్రభాకర్ చేతుల మీదుగా అమ్మవారికి పూజలు..



నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్ 01(సూర్యరేఖ) కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయంలో అమ్మవారికి దేవి శరన్నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా మాజీ ఎంమ్మెల్సీ ఎం.ఎస్ ప్రభాకర్ రావు,అతిథులుగా ఉమ్మడి రాష్ట్ర ఎస్సీ సేల్ మాజీ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆయిందాల కృష్ణ(మిత్రకృష్ణ), కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయ చైర్మన్ అమర్ సింగ్,బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ అధ్యక్షులు పట్లూరి రఘు,లు పాల్గొని దర్బార్ మైసమ్మ అమ్మవారితో పటు వివిధ ప్రాంతాల అమ్మవారి మండపాలల్లోని అమ్మవార్లను దర్శించికొని పూజలు చేశారు.కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయ చైర్మన్ మర్యాద పూర్వకంగా మాజీ ఎంమ్మెల్సీ ఎం.ఎస్.ప్రభాకర్ రావుతో పాటు పాల్గొన్న అతిథులను శాలువాతో సత్కరించారు.


## దుర్గామాత మండపంలో నరహరిచారిని సత్కరించిన బొక్కి సత్యనారాయణ..



నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్01(సూర్యరేఖ)జియాగూడ డివిజన్ దుర్గానగర్ 2వ విధిలో మండప నిర్వాహకుడు బొక్కి సత్యనారాయణ ఆధ్వర్యంలో దసరా నవరాత్రులను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో అత్యంత వైభవంగా జరిగిన పూజా కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా బీఆర్ఎస్ పార్టీ జియాగూడ అధ్యక్షులు నరహరి చారీ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండప నిర్వాహకుడు బొక్కి సత్యనారాయణ బృందం నరహరిచారిని మర్యాద పూర్వకంగా శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నరహరిచారి ప్రజలకు విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## అమ్మవారి కృపతో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలి..

మధిర సత్యనారాయణ.



నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్01(సూర్యరేఖ) జియగూడ డివిజన్ లోని ఇమంపురా నవభారత సంఘం కమ్యూనిటీ హాల్ యందు నెలకొల్పిన శ్రీదుర్గామాత అమ్మవారికి నవభారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ,సతీమణి మధిర మాధవి కుటుంబ సభ్యులతో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మధిర మాట్లాడుతూ... నవరాత్రి ఉత్సవాలు మన సంస్కృతికి అద్దం పట్టే పండుగ అన్నారు. అమ్మవారి ఆశీర్వాదాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నానని మధిర సత్యనారాయణ తెలిపారు.

## కేతకి సంగమేశ్వర స్వామి దర్శించుకున్న జె.పిరప్ప




అందోల్,అక్టోబర్01 (సూర్యరేఖ) సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం చీమ్నపూర్ యాక్స్ రోడ్డులోని తుల్జాభవాని మాత కిరణం షాపు యజమాని జంగి కే గ్రామానికి చెందిన జె.పిరప్ప గ్రామ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని, పిరప్ప కేతకి సంగమేశ్వర స్వామి దర్శించుకోవడం జరిగింది.

# గ్రీన్ బెల్లంపల్లి పచ్చదనంతో ప్రకృతికి కొత్త ఊపిరి





**బెల్లంపల్లి,అక్టోబర్ 01(సూర్యరేఖ)**బెల్లంపల్లి పట్టణంలో ఏకదంత మిత్రమండలి ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేకమైన కార్యక్రమం నిర్వహించారు. 28వ వార్డు ప్రజల సహకారంతో పెద్దఎత్తున మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి తిలక్ వాకర్స్ అసోసియేషన్, మరియు హిందూ ఉత్సవ సమితి మద్దతు ఇవ్వడం, పర్యావరణ పరిరక్షణలో మరింత ఉత్సాహాన్ని కలిగించింది. మన తరం మొక్కలు నాటుదాం.. భావితరాలకు ఊపిరి ఇచ్చేద్దాం.. అనే నినాదంతో బెల్లంపల్లి వ్యాప్తంగా గ్రీన్ బెల్లంపల్లి పేరుతో ఈ బృహత్ కార్యక్రమాన్ని కొనసాగించాలనే నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ఎవరి కుటుంబంలో శు భకార్యం జరిగినా ఒక మొక్క నాటి ప్రకృతిని కాపాడే సత్కార్యానికి ప్రజలను ఆహ్వానిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు నడిపిస్తున్న బొంతల శ్రీనివాస్,ఏకదంత మిత్రమండలి సభ్యులకు ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# చిల్కానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గోనె శ్రీకాంత్ ముదిరాజ్



**ఉప్పల్,అక్టోబర్ 01(సూర్యరేఖ)** చిల్కానగర్ ముదిరాజ్ సంఘ భవనంలో మాజీ అధ్యక్షులు కొంపల్లి రవీందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కమిటీ సంఘ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చిల్కానగర్ ముదిరాజ్ సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంఘ పెద్దలు అంబటి జగదీష్ ముదిరాజ్,కొంపల్లి బాలరాజు ముదిరాజ్ జిన్నాలక్ష్మి నారాయణ ముదిరాజ్,గోనె అంజయ్య ముదిరాజ్, దాసరి సిద్ధయ్య ముదిరాజ్,సమక్షంలో సంఘ సభ్యులు అందరూ కలసి నూతన అధ్యక్షుడిగా గోనె శ్రీకాంత్ ముదిరాజ్,ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ... చిల్కానగర్ ముదిరాజ్ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని గోనె శ్రీకాంత్ అన్నారు. ఈకార్యక్రమంలో చిల్కానగర్ ముదిరాజ్ సంఘం సీనియర్ సభ్యులు గ్రురాల భీమ్మయ్య ముదిరాజ్ పిట్లల నరేష్ ముదిరాజ్,నక్కబొయిన కేశవులు ముదిరాజ్,పంగ సత్యనారాయణ ముదిరాజ్ గుగ్రాల మల్లేష్ ముదిరాజ్,నలవేలి మహేందర్ ముదిరాజ్,కొంపల్లి రాజు ముదిరాజ్, తౌటి కృష్ణ ముదిరాజ్,కావాలి నర్సింహ్మ ముదిరాజ్, కొండ బాలేందర్ ముదిరాజ్ తెలంగాణ సంపత్ ముదిరాజ్ జిన్నా భిక్షపతి ముదిరాజ్, మార బోయిన భిక్షపతి ముదిరాజ్,గుగ్రాల సత్యనారాయణ ముదిరాజ్,సిక్కరి కృష్ణ ముదిరాజ్,గుగ్రాల స్వామి ముదిరాజ్, జిన్నా బాలకృష్ణ,చెక్క శ్రీను ముదిరాజ్, శ్రీరామ కిరణ్ ముదిరాజ్,నలవేలి చందశేఖర్ ముదిరాజ్,కొండ రాధకృష్ణ ముదిరాజ్ జిన్నా నర్సింహ్మ ముదిరాజ్, నరేష్ ముదిరాజ్, దండు యాదగిరి ముదిరాజ్ మల్లేష్ ముదిరాజ్ సంతోష్ ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్,చిలకనగర్ డివిజన్ లో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి




**ఉప్పల్,అక్టోబర్ 01(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ న్యూభరత్ నగర్ కాలనీ హనుమాన్ నగర్, చిలకనగర్ డివిజన్ బ్యాంకుకాలనీ,లలో వైభవంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. కాలనీలా మహిళలంతా ఒక్కచోట చేరి రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను పెట్టి ఆటపాటలతో బతుకమ్మ సంబరాలు వైభోగంగా జరుపుకున్నారు. మహిళలకు అత్యంత ప్రీతిపాత్రమైన బతుకమ్మ పండుగ సుఖసంతోషాలతో జరుపుకోవడం శు భదాయకమని పేర్కొన్నారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ మన బతుకమ్మ. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల కు నిలువెత్తు నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# మాతా రాణికి పూజలు నిర్వహించిన దేవర వంశీ



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్ 01(సూర్యరేఖ)** కార్వాన్ నియోజవర్గంలోని విశ్వేశ్వర్ నగర్ తో పాటు పలు ప్రాంతాలల్లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో నిర్వహించిన కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా యువ నాయకుడు,బిజెపి సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ పాల్గొని మాతారాణి అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు. అమ్మవారి మండపాల నిర్వాహకులు దేవర వంశీని మర్యాద పూర్వకంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు.

## దసరా పండుగ సందర్భంగా కాప్రా డివిజన్ మహిళలకు చీరల పంపిణీ..

రేగళ్ల సతీష్ రెడ్డి



**ఉప్పల్,అక్టోబర్ 01(సూర్యరేఖ)** దసరా పండుగ సందర్భంగా కాప్రా డివిజన్ పరిధిలోని మహిళలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకులు రేగళ్ల సతీష్ రెడ్డి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అను నిత్యం ప్రజా సేవలో వుంటూ బి ఆర్ ఎస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మహిళ సోదరీమణులకు దసరా పండుగ సందర్భంగా చీరలు అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కాప్రా డివిజన్ సీనియర్ నాయకురాలు సరోజ రిటైర్డ్ ప్రొఫెసర్ సవితరావు,సుజాతగౌడ్,సరితనాయక్, గీత సరిత దివ్యలత సీనియర్ నాయకుడు నంగునూరి మహేష్,కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## రావణ దహన ఏర్పాట్లను ట్రాఫిక్ సిఐతో పరిశీలించిన నేరేడుమెట్ సీఐ సందీప్ కుమార్




**మల్కాజిగిరి,అక్టోబర్ 01(సూర్యరేఖ)** దసరా పండుగ సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గం,నేరేడుమెట్ లోని అన్నపూర్ణ సమేత శ్రీకాశీ విశ్వనాథ పరిసరాల్లో శ్రీకలాభారతి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రావణ దహన కార్యక్రమాల ఏర్పాట్లను బుధవారం నేరేడు మెట్టు సీఐ సందీప్ కుమార్,ట్రాఫిక్ సీఐ నరసింహ, ఎస్సై రమేష్, ఆలయ కమిటీ సభ్యులు,స్టేషన్ సిబ్బందితో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ సందీప్ కుమార్ మాట్లాడుతూ... ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, జాగ్రత్తలు తీసుకొని రావణ దహన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు.

## దుర్గాభవాని అమ్మకు మొక్కులు చెల్లించిన చిలపల్లి అబిలాష్ ముదిరాజు..



**అందోల్,అక్టోబర్01(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం,హస్నాబాద్ గ్రామ ముదిరాజు నాయకులు చిలపల్లి శ్రీశేలం నర్సమ్మ దంపతుల కుమారుడు అబిలాష్ జన్మదిన వేడుకలు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. దుర్గాభవాని అమ్మకు ప్రత్యేక దర్శనం,పూజలు చేసి అన్నదానం,పండ్లు ఫలహారాలు పంపిణీ చేసి, అమ్మవారి దీవెనలు,ఆశీస్సులు తీసుకున్నారు. శ్రీశేలం తల్లి నరసమ్మ దుర్గాభవాని మాతాకు మొక్కలు చెల్లించి వేడుకోవడం జరిగింది అలాగే గ్రామ ప్రజలు బందు మిత్రులు,శ్రేయభిలాషులు భారీగా హాజరై అబిలాష్ ముదిరాజుకు అమ్మవారు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా చూడాలని ఆశీర్వదించి కేక్ కట్ చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భారీగా ప్రజలు, బంధుమిత్రులు,యువజన సంఘాల నాయకులు భారీగా హాజరైనారు.

## మండల ప్రజలక దసరా శుభాకాంక్షలు తెలిపిన తాజా మాజీ ఎంపీపీ..



నిజాంపేట,అక్టోబర్01(సూర్యరేఖ) మండల ప్రజలందరికీ తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు విజయదశమి (దసరా) పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చెడుపై మంచి సాధించి విజయానికి ప్రతీక అయిన ఈ విజయదశమి పండుగ మీ జీవితాల్లో ఆనందాన్ని సంతోషాన్ని నింపాలని అమ్మలగన్న అమ్మ అయిన దుర్గామాత ఆశీస్సులు మండల ప్రజలపై ఉండాలని ఈ సంవత్సరం మాదిరిగా ప్రతి సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడి పంటలు సుభిక్షంగా పండాలన్నారు. మరోసారి మండల ప్రజలందరికీ (దసరా)పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## మటన్ వైన్ షాపుల వద్ద పెరిగిన రద్దీ..




నిజాంపేట,అక్టోబర్01(సూర్యరేఖ) దసరా గాంధీ జయంతి ఒకే రోజు రావడంతో నిజాంపేట మండల కేంద్రంలో మటన్ వైన్ షాపుల వద్ద రద్దీ పెరిగిపోయింది.గాంధీ జయంతి సందర్భంగా మటన్ షాపులు తీయవద్దని పోలీస్ అధికారులు మటన్ చికెన్ షాప్ యజమానులు రాత్రి 12 గంటల వరకు విక్రయించాలని పోలీసులు ఆదేశించడంతో షాపుల వద్ద జనాలు కిరిసిపోయారు.గాంధీ జయంతి రోజు దసరా పండగ జరుపుకోవాలని ఉద్దేశంతో ప్రజలు ఓపికతో మటన్,వైన్ షాపుల వద్ద మటన్ మద్యాన్ని తీసుకెళ్తున్నారు.

## జిల్లాలోని ప్రజలు,అధికారులకు..కుటుంబ సభ్యులందరికి విజయ దశమి పర్వదిన శుభాకాంక్షలు..

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్,అక్టోబర్ 01(సూర్యరేఖ) అమ్మవారి చల్లని దీవెనలతో అందరూ సుఖసంతోషాలతో,శాంతి సౌభాగ్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...చెడుపై మంచి సాధించిన విజయాన్ని గుర్తుచేస్తూ,ప్రజలు పండుగను ఆనందోత్సవాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, జిల్లా సుభిక్షంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖశాంతులతో సిరిసంపదలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, ఈ దసరా జిల్లా ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని కలెక్టర్ అన్నారు.జగన్మాత ఆశీస్సులతో జిల్లా పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని వివరించారు.

## మెదక్ జిల్లా ప్రజలకు అధికారులకు దసరా శుభాకాంక్షలు తెలిపిన..మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



మెదక్,అక్టోబర్01(సూర్యరేఖ) విజయదశమి పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు,జిల్లా ప్రజలకు,పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమిని దుష్ట శక్తులపై విజయం సాధించిన పండుగగా భావిస్తూ, ప్రజలందరూ ఐక్యత సమగ్రతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజల జీవితాల్లో తేజస్సు,ఆనందం మరియు విజయాన్ని నింపాలని కోరుతూ,పండుగ ఉత్సవాలను సోదరభావంతో సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. అంతేకాక నవరాత్రుల అనంతరం జరిగే దుర్గామాత విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలను కూడా శాంతియుతంగా, క్రమబద్ధంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# గంగమ్మ ఒడిలోకి చేరిన బతుకమ్మ గౌరమ్మ









పలు గ్రామాలలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు..

నిజాంపేట,అక్టోబర్01(సూర్యరేఖ)మండల పరిధిలోని కల్వకుంట,తిప్పనగుల్ల, వెంకటాపూర్ కె గ్రామాలలో బుధవారం సద్దుల బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించారు.మహిళలు సాంప్రదాయమైన దుస్తులను ధరించి వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయం వద్ద బతుకమ్మలను ఉంచి ఒకే సి పువ్వేసి చందమామ చిత్తు చిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ అంటూ...మహిళలు పాటలు పాడుతూ బతుకమ్మ పాడుతూ కోలాటంతో పలువురుని అలరించారు. అనంతరం స్థానిక గడిం చెరువులో బతుకమ్మ తోపాటు గౌరమ్మను నిమజ్జనం చేసి మహిళలు వాయినాలను ఒకరికి ఒకరు ఇచ్చిపుచ్చుకున్నారు. అలాగే తొమ్మిది రోజులపాటు బతుకమ్మ పండుగను భక్తిశ్రద్ధలతో కొల్చామని మండల ప్రజలందరికీ బతుకమ్మ ముందస్తుగా(దసరా) శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ డివిజన్ అభివృద్ధే ప్రధాన లక్ష్యం

**డివిజన్,ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా..**
**ప్రజలు మెచ్చుకునేలా అభివృద్ధి..**
**అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి..**
**అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి..**
**కార్పొరేటర్ పొడవు అర్చన జయప్రకాష్**



రాజేంద్రనగర్,అక్టోబర్ 01(సూర్యరేఖ)రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని..నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ పొడవు అర్చన జయప్రకాష్ అధికారులను ఆదేశించారు. డివిజన్ పరిధిశివరాంపల్లిలోని శ్యామలనగర్ లో చేపడుతున్న సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ అర్చన స్థానిక ప్రజలతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ పొడవు అర్చన జయప్రకాష్ మాట్లాడుతూ... ప్రజలు మెచ్చుకునేలా డివిజన్ అభివృద్ధి చేస్తానని గ్రేటర్ హైదరాబాద్‌లోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అర్చన జయప్రకాష్ అన్నారు.లక్షలాది రూపాయలు వెచ్చించి చేపడుతున్న సిసి రోడ్డు పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేది లేదని హెచ్చరించారు.స్థానిక ప్రజలు అభివృద్ధి పనులు జరుగుతున్నప్పుడు భాగస్వాములు కావాలని కోరారు.నిధులు మంజూరైన పనులు మూడు నెలల్లో పూర్తి చేయాలన్నారు.దశల వారిగా అన్ని బస్తీలలో సమాన అభివృద్ధి చేపడతామని ఆమె సూచించారు.అభివృద్ధి విషయంలో ఎక్కడా వెనుకడుగు వేసేది లేదన్నారు.గత ప్రభుత్వంలో ప్రారంభించిన పనులే మొదలుపెట్టడం జరిగిందని తెలిపారు.కౌన్సిల్లో కొట్లాడి రాజేంద్ర నగర్ డివిజన్ కు ప్రత్యేక నిధులు తీసుకురావడం జరిగిందని వెల్లడించారు. పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి చేపడుతున్నామన్నారు.సమస్యలు లేని డివిజన్ గా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమన్నారు.

# దసరా ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు.. ముస్తాబైన ఉప్పల్ మున్సిపల్ స్టేడియం








రావణ దహనకాండ,జమ్మిపూజ,సాంస్కృతిక కార్యక్రమాలు..

మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహణ..

ఉప్పల్,అక్టోబర్01(సూర్యరేఖ) ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో దసరా ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు జరిగాయి.ఉప్పల్ దసరా ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. -**ఏర్పాట్లను పరిశీలించిన పరమేశ్వర్ రెడ్డి..**దసరా ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను పరమేశ్వర్ రెడ్డి,దసరా ఉత్సవా సమితి సభ్యులు పషికంటి నాగరాజు,ఈగ ఆంజనేయులు ముదిరాజ్ లింగంపల్లి రామకృష్ణ,సల్లా ప్రభాకర్ రెడ్డి,గొరిగ నగేష్ కురుమ,మంద మురళీకృష్ణ రెడ్డి,పూజారి హనుమంత్,బజారు నవీన్ గౌడ్ జిత్తు బంటిలు బుధవారం పరిశీలించారు. దసరా సంబురాలను పురస్కరించుకొని గురు వారం సాయంత్రం 6గంటలకు జమ్మి పూజ రావణ దహనకాండ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని ఉప్పల్ దసరా ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఉప్పల్ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# మందపల్లి వారసంతలో వసతుల కరువు




**జంతువులు తాగేందుకు నీరు,**
**మేత ఉండదు..**

**ఉమ్మడి ఆదిలాబాద్,అక్టోబర్ 01(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం మందపల్లి గ్రామంలో ప్రతి సోమవారం పశువుల సంత కొనసాగుతుంటది. మేకలు ఆవులు గోర్లు ఎడ్లు అమ్మకానికి తెస్తుంటారు.ఇక్కడ సంతను టెండర్ తీసుకున్నటువంటి వ్యక్తులు ఒక జంతువు ఆమ్ముడు పోయిన తర్వాత కొన్నవారీ దగ్గరినుండి రూ.80 నుండి రూ.100 దాకా వసూలు చేస్తూ ఉంటారు.కానీ అక్కడికి వచ్చిన జంతువుల కొరకు వసతులు ఏర్పాటు చేయడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది బొలెరో లాంటి వాహనాలలో జంతువులు తీసుకువచ్చినప్పుడు అక్కడికి వచ్చిన జంతువులకు సరైన వసతులు నీరు,తిండి లేక సంతకు అమ్మకానికి తీసుకు వచ్చినటువంటి జంతువులు మరణిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి సోమవారం మా ప్రతినిధి అక్కడికి వెళ్లి చూడగా ఉదయం వచ్చినటువంటి జంతువులు సాయంత్రం వరకు అక్కడే ఉండడంతో తాగేందుకు నీరు,మేత లాంటి వసతులు లేక సంతలో కొన్ని జంతువులు చనిపోతున్నట్లు దృష్టికి వచ్చింది. ఇప్పటికైనా టెండర్ తీసుకున్నటువంటి వ్యక్తులు వచ్చేటటు వంటి జంతువుల కొరకు వసతులు, సౌకర్యాలను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# రాజేంద్రనగర్ సర్కిల్ వ్యాప్తంగా అంబరాన్నంటిన 'సద్దుల' సంబురం

**చివరి రోజు ఉత్సాహంతో ఆడిపాడిన మహిళలు..**
**పూల వనంగా మారిన బస్తీలు..**
**గౌరమ్మను గంగమ్మ ఒడికి చేర్చిన మహిళలు..**
**ముగిసిన పూల పండుగ..**




**రాజేంద్రనగర్,అక్టోబర్01(సూర్యరేఖ)** బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ తీరొక్క పాటలతో ఊరూవాడా మార్మోగింది.రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో బస్తీలు,కాలనీలు పూలవనంగా మారాయి.మంగళవారం రాత్రి రాజేంద్రనగర్ సర్కిల్ వ్యాప్తంగా జరుపుకున్న సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. రాజేంద్రనగర్ పత్తికుంట చెరువు ఆవరణలో భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు గడిల పద్మావతి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబురాలు నిర్వహించారు.ఆడ బిడ్డలు బతుకమ్మ పాటలతో ఆడిపాడటంతో పత్తికుంట చెరువు ప్రాంతం హోరెత్తాయి.వివిధ ఆలయాల ఆవరణల్లో నిర్వహించిన వేడుకలు అంబరాన్నంటాయి.రాత్రి వరకు ఆడిపాడిన మహిళలు వాయనాలు ఇచ్చి పుచ్చుకుని 'పోయిరా గౌరమ్మ.. పోయిరావమ్మ. మమ్ముల్ని చల్లంగా చూడమ్మా.. వచ్చే ఏడాది మళ్లీ రావమ్మ' అంటూ బతుకమ్మకు వీడ్కోలు పలికారు. అనంతరం మహిళలు బతుకమ్మను పత్తికుంట చెరువుల్లో నిమజ్జనం చేశారు.తొమ్మిది రోజుల బతుకమ్మ సంబురం చివరి రోజైన సద్దుల బతుకమ్మతో ముగిసింది.ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు పసుపుల సందీప్ ముదిరాజ్,మల్లేష్ చారి బండారి బాలకృష్ణ వేణుగోపాల్ రవి స్వప్నరెడ్డి, కృష్ణవేణి,సుశీల తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి(దసరా) శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి



**కొల్చారం,అక్టోబర్01(సూర్యరేఖ)** చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే దసరా పండుగ పురస్కరించుకొని నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ దసరా పండగ ప్రజల జీవితాలలో కొత్త వెలుగులను నింపాలని ఆకాంక్షిస్తూ,దసరా పండుగ మనిషిని మంచిమార్గంలో నడిపించడానికి ఒక స్ఫూర్తిగా నిలుస్తూ,ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని,ప్రతి ఒక్కరూ అత్యంత ఆనందంతో పండుగ జరుపుకోవాలని,తొమ్మిది రోజులపాటు ఘనంగా ఉత్సవాలు నిర్వహించుకున్న ప్రజలు విజయదశమిని దసరా ఉత్సవాలు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఆ జగన్మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖశాంతులతో,సిరి సంపదలతో తులతూగాలని,ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని,దుర్గమ్మ దీవెనలు,ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## తూప్రాన్ మున్సిపాలిటీ దుర్గాభవాని మాత పూజల్లో కాంగ్రెస్ నాయకులు



**మెదక్,అక్టోబర్01(సూర్యరేఖ)** మెదక్ జిల్లాతూప్రాన్ మహంకాళి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గాభవాని మాత వద్ద మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,చందాయిపేట మాజీ సర్పంచ్ బుడ్డ భాగ్యరాజ్ తన మిత్రులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తరువాత దుర్గాభవాని సేవా సమితి అధ్యక్షుడు శాడ కోటేశ్వరరావు, సర్పంచ్ బుడ్డ భాగ్యరాజ్ ను ఘనంగా శాలువాతో సన్మానించి, మెమెంటో అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..."దుర్గాభవాని మాత ఆశీస్సులతో బుడ్డ భాగ్యరాజ్ కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో,అష్ట ఐశ్వర్యాలతో సుఖ శాంతులతో ఉండాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ అప్సర్ భాయ్,లయన్ కుమ్మరి రమేష్ గెంటియాల నాగరాజు,పన్నీరు రాము,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాబోయే సర్పంచ్ అక్బర్ భాయ్, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్,సిఆర్ తదితరులు పాల్గొన్నారు.

## యువకుల్లో ఉత్సాహాన్ని నింపుతున్న యువ నాయకుడు సంతోష్ రావు..



**కొల్చారం,అక్టోబర్01(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం కోనాపూర్ గ్రామంలో మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు యువనాయకుడు తుంకలపల్లి సంతోష్ రావు ఆయన సొంత ఖర్చులతో యువకులకు కబడ్డీ పోటీలు నిర్వహించి యువకులు ఉత్సాహాన్ని నింపుతున్న యువనాయకుడు సంతోష్ రావు ఇలా చెప్పుకుంటూ పోతే.. గతంలో రంగంపేట గ్రామంలో కూడా..కబడ్డీ కోకో పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా సంతోష్‌రావు మాట్లాడుతూ... విద్యార్థులు సెలవు రోజుల్లో సెల్ఫోన్లకు బానిస కాకుండా..ఏదైనా ఆట పోటీలు నిర్వహిస్తే... విద్యార్థులు సంతోషపడతారని అనే ఉద్దేశంతో దసరా పండగ సందర్భంగా ఈ కబడ్డీ ఆట పోటీలు నిర్వహించడం జరిగిందని యువ నాయకుడు తుంకులపల్లి సంతోష్ రావు అన్నారు.

## దుర్గానవరాత్రుల సందర్భంగా సామాజిక సేవాలో అంకితభావం చూపుతున్న పుట్టి సందీప్..

**భక్తుల తృప్తి కోసం అన్నప్రసాదాలు..**



**మెదక్,సెప్టెంబర్30(సూర్యరేఖ)** దుర్గా నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ప్రముఖ సంఘసేవకుడు పుట్టి సందీప్ తన సంకల్పంతో చేపట్టిన సేవా కార్యక్రమాలు విశేషంగా నిలుస్తున్నాయి.గత సంవత్సరం ప్రారంభించిన పుట్టి బాలామణి ఉచిత ప్యూరిఫైడ్ వాటర్ పంపిణీ కేంద్రం నేటితో మొదటి వార్షికోత్సవాన్ని జరుపుకుంది. ప్రస్తుతం ఈ కేంద్రం ద్వారా సుమారు 400 కుటుంబాలు స్వచ్ఛమైన తాగునీటి సదుపాయాన్ని పొందుతున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక సీతయ్యగుడి శ్రీరాజరాజేశ్వర దేవాలయం వద్ద ఘనంగా వెయ్యి మందికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమం ప్రారంభంలో శ్రీదుర్గా మాతకు ప్రత్యేక పూజలు చేసి,నైవేద్యాలు సమర్పించారు. అనంతరం అన్నప్రసాదాలను భక్తులకు అందజేశారు.ఈ విజయవంతమైన కార్యక్రమ సాధనలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ పుట్టి సందీప్ కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ ప్రజలు, దేవాలయ యువజన సభ్యులు,కుల పెద్దలు, ప్రజాప్రతినిధులు ఈ సేవా కార్యక్రమంలో పాల్గొని సంఘసేవ పట్ల ప్రశంసలు కురిపించారు.

## అమ్మవారి కరుణతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

**బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పి.కార్తీక్ రెడ్డి**



**మణికొండ,అక్టోబర్01(సూర్యరేఖ)** అమ్మవారి ఆశీస్సులతో వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర యువ నాయకుడు పి.కార్తీక్ రెడ్డి,మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ,లు అన్నారు.దేవీ నవరాత్రులను పురస్కరించుకొని కాలనీ రోడ్ నెంబర్ 10లో గల శ్రీలలిత సమేత కామేశ్వర ఆలయంలో గత తొమ్మిది రోజులుగా జరుగుతున్న శ్రీదేవీ నవరాత్రుల ఉత్సవాలకు జరుపుకుంటున్న సందర్భంగా భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర యువ నాయకుడు కార్తీక్ రెడ్డితో పాటు పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రామాలయం ట్రస్టు అధ్యక్షుడు భీమ్ రెడ్డి,కార్యదర్శి రామారావు,సభ్యుడు సురేందర్ రెడ్డి,భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

## కొల్చారం మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన..ముత్యం ప్రవీణ్ కుమార్



**కొల్చారం,అక్టోబర్01(సూర్యరేఖ)** కొల్చారం మండల ప్రజలకు,కొల్చారం మండల అధికారులకు,రాజకీయ నాయకులకు విజయదశమి (దసరా) శుభాకాంక్షలు తెలుపుతున్నానని సీనియర్ నాయకుడు ముత్యం ప్రవీణ్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దసరా పండగ సందర్భంగా ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని పాడిపంటలు పశువులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుతున్నట్లు ముత్యం ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# ఎలాంటి బెదిరింపులకు పాల్పడినా బెదిరేది లేదు





**ప్రజల కోసం ఎంత దూరమైనా వెళ్తాం..**
**రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్,రాష్ట్ర యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి**

**మణికొండ,అక్టోబర్01(సూర్యరేఖ)** బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను పీడించడమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిగా పెట్టుకుటుందని భారత రాష్ట్ర సమితి పార్టీ రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్,రాష్ట్ర యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆరోపించారు.బుధవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న శ్రీవెంకటేశ్వరకాలనీ సందర్శించి ఈ మధ్య కాలనీ సంక్షేమ సంఘం సమావేశంలో జరిగిన తోపులాటలో సంబంధం లేని వారిని ఎఫ్ఐఆర్లో చేర్చి ఇబ్బందులకు గురిఅయిన కుటుంబాలను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాజేంద్రనగర్ అసెంబ్లీ నుంచి నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికైన ప్రకాష్ గౌడ్ ఒక పెద్ద మనిషిగా వ్యవహరించి రెండు వర్గాలను సమాధాన పరిస్తే బాగుండేదని కానీ ఒక వైపే కొమ్ము కాయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు.ఇటీవల శాసనసభ ఎన్నికలలో ఉపేంద్రనాథ్ రెడ్డి వర్గీయులు బీఆర్ఎస్ పార్టీకి పనిచేసి ప్రకాష్ గౌడ్ గెలుపుకు తమ వంతు కృషి చేసినను పరిష్కారంగా తాను పార్టీ మారి తనకు మద్దతు తెలిపిన వారికి బహుమానంగా పోలీసు కేసుల పాలు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఇలాంటి పోలీస్ కేసులనేది కేవలం మణికొండకే పరిమితం కాదనీ,ఈ మధ్యకాలంలో శంషాబాద్ లో ఒక బీసీ నాయకుడిపై కూడా తప్పుడు సమాచారం మేరకు కేసులు పెట్టడం జరిగిందని కార్తీక్ రెడ్డి దుయ్యబట్టారు.కేసులు పెట్టినంత మాత్రాన కార్యకర్తలు బెదిరిపోయేది లేదని ప్రజాక్షేత్రంలో తప్పకుండా బుద్ధి చెబుతామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీ మారానని తెలిపిన ప్రకాష్ గౌడ్,అభివృద్ధిలో భాగమైన రాయదుర్గం నుంచి హైదరాబాద్ ఎయిర్పోర్ట్ కొరకు మెట్రో రైల్ ను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తే ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు అనుకూలిస్తే వచ్చే సంవత్సరానికి పూర్తయి పోయే పరిస్థితి ఉన్న మెట్రో రైల్ వచ్చి ఉంటే రాజేంద్రనగర్ అసెంబ్లీ పరిధిలో నివసించే మొత్తం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండేదనీ,పై పెచ్చు స్థానికులు విపరీతంగా ఉన్న ట్రాఫిక్ సమస్య నుంచి బయటపడే వారని,స్థానికుల ఆస్తి విలువలు గణనీయంగా పెరిగేవనీ,ఇంతపాటి ప్రజా సౌకర్యం చేయలేని శాసనసభ్యుడు ఉంటే ఏమిటి లేకుంటే ఏంటని మండిపడ్డారు.ప్రజా సౌకర్యార్థం ఎంతో ఉపయోగపడే మెట్రో రవాణా సంస్థ కోసం రాబోయే కాలంలో ప్రజల సహకారంతో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టి రాష్ట్ర ప్రభుత్వ మెడలు వంచి ఒప్పించే దిశగా పనిచేస్తామని హెచ్చరించారు.ప్రజా సౌకర్యార్థం కాలనీకి సంబంధించిన అరవై ఫీట్ ల రహదారి మార్గాన్ని సంబంధించిన అడ్డంకులను తొలగించి ప్రజలు వాడుకోవడానికి వీలు కల్పించాలని శాసన సభ్యున్ని,మునిసిపల్ చైర్మన్ ను పలుమార్లు అడిగినా కేవలం కాకమ్మ కథలు చెప్పడం పరిపాటు అని మండిపడ్డారు.మణికొండలో కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన బాధ్యతను మరవవద్దని డిమాండ్ చేశారు.

## మణికొండలో అలయ్ బలాయి..

**మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు**




**మణికొండ,అక్టోబర్01 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని విఆర్ 4 సహయోగ్ చారిట బుల్ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్‌రావు అన్నారు. ట్రస్టుసేవా సంస్థ ఆధ్వ ర్యంలో శనివారం అల య్ బలయ్ కార్యక్రమా న్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. జమ్మి పూజా నంతరం మాయా జాల ప్రదర్శన ధ్వన్యనుకరణ కోలాటం ఆదిగా గల ఆటపాటలతో కూడిన హిందూ సాంప్రాదా యములో ప్రసిద్ధిగాంచిన దసరా సమ్మేళనంలో భాగంగా మణికొండ అలయ్ బలాయి వేడుకలు అలకాపూర్ టౌన్ షిప్ మహాత్మాగాంధీ పార్కు సమీపంలో గల ప్రొఫెసర్ జయశంకర్ పార్కులో నిర్వహించడం జరుగు తుందన్నారు.విఆర్ 4 సహయోగ్ చారిటబుల్ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు తెలిపారు.ఈ సందర్భ కార్యక్రమానికి నిమంత్రణ పత్రాన్ని వ్యక్తిగత ఆహ్వానంగా భావించి బంధుమిత్రుల సమేతముగా హాజరు కావాలసినదిగా సాదరంగా సగౌరవంగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

## అనుమానాస్పద స్థితిలో యువతి ఆత్మహత్య..



**రాజేంద్రనగర్,అక్టోబర్01(సూర్యరేఖ)** అనుమానాస్పద స్థితిలో ఓ యువతి ఫ్యానుకు చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన రాజేంద్ర నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.యువతి ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు.వివరాల్లోకి వెళితే...హైదర్ గూడకు చెందిన బండారు రమేశ్ కూతురు బండారి యశిక (29) విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించారు.మూడు నెలల క్రితమే హైదర్ గూడకు తిరిగి వచ్చింది.ప్రస్తుతం నగరంలో సాఫ్ట్వేర్ గా మంచి ప్యాకేజీతో ఉద్యోగం చేస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం హైదర్ గూడలోని తమ నివాసంలో ఫ్యాన్ కొక్కేనికి చున్నితో ఉరివేసుకొని వేలాడుతూ కనిపించింది. వెంటనే కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని రాజేంద్రనగర్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు.రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## లక్ష్మాపూర్ లో మహమ్మద్ అలీ మృతిపై రీపోస్టుమార్టం..




**రామాయంపేట,అక్టోబర్ 01(సూర్యరేఖ)** రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ అలీ (46) మృతిపై బుధవారం మండల తహసిల్దార్ రజనీకుమారి ఆధ్వర్యంలో రీపోస్టుమార్టం నిర్వహిం చారు.గత నెల 28న అస్వస్థతకు గురైన మహమ్మద్ అలీని హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించామని అక్కడ చికిత్స పొందుతూ ఆసుపత్రి నిర్లక్ష్యం కారణంగా మహమ్మద్ అలీ మృతి చెందినట్లు కుటుంబసభ్యులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు..దీంతో ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు రీపోస్టుమార్టం నిర్వహించడం జరిగిందని రెవేన్యూ అధికారులు,పోలీసులు తెలిపారు.

# రెండు, మూడు రోజుల్లో జూబ్లీ నోటిఫికేషన్

**హైదరాబాద్ :** జూబ్లిహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాను మంగళవారం ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఈ జా బితాలో 3,98,982 మంది ఓటర్లు ఉన్నారు, ఇందులో 2,07,367 మంది పురుషులు, 1,91,590 మంది మహిళలు , 25 ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకారం, తుది ఓటర్ల జాబితాలో గత ఎన్నికల కన్నా 1.61 శాతం ఎక్కువ మంది ఓటర్లు నమోదయ్యాయి. ఈ జాబితాలో ఉన్న 3,98,982 ఓటర్లు మొత్తం 407 పోలింగ్ స్టేషన్లలో ఓటు హక్కు వినియోగిచుకుంటారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో సగటుగా 980 ఓటర్లు ఉన్నారు. ఓటర్లు తమ పేర్లు తుది ఓటర్ల జాబితాలో ఉన్నాయో లేదో సరిచూసుకోవడానికి ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్ లేదా వోటర్ హెల్ప్‌లైన్ యాప్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. జాబితాలో పేర్లను చేర్చడానికి లేదా తీసివేయడానికి ఫిర్యాదులు దాఖలు చేయడానికి, ఫారం-6 (పేరు చేర్చడానికి), ఫారం-8 (పేరు, చిరునామా మొదలైనవి సరిచేయడానికి) ఉపయోగించవచ్చని ఈసీ తెలిపింది. కేంద్ర ఎన్నికల సంఘం అక్టోబర్ నాలుగు, ఐదు తేదీల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేయనుంది. బీహార్ కు అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయనున్నారు. అదే సమయంలో జూబ్లిహిల్స్ ఉపఎన్నిక షెడ్యూల్ కూడా విడుదల చేస్తారు. బీహార్ లోనూ మంగళవారమే పూర్తి స్థాయి ఓటర్ల జాబితాను విడుదల చేశారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేసి ఓటర్ల జాబితాను పూర్తిగా సంస్కరించారు. దాదాపుగా అరవై లక్షలకుపైగా ఓటర్లను జాబితా నుంచి తొలగించారు. మరణించిన వారు, శాశ్వతంగా వలసపోయిన వారు అలాగే.. రెండు ఓట్లు ఉన్న వారు ఇలా అందర్నీ తొలగించారు ఈ ప్రయత్నంపై వివాదం ఏర్పడినప్పటికీ అంతా పారదర్శకంగా చేస్తున్నామని ఈసీ ప్రకటించింది. అందుకే బీహార్ ఓటర్ల జాబితాపై ఏమైనా అభ్యంతరాలు వస్తాయేమోనని ఈసీ నాలుగు రోజుల సమయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. భారత రాష్ట్ర సమితి సిట్టింగ్ సీటు కావడంతో ఎలాగైనా సీటును నెలబెట్టుకోవాలని ఆ పార్టీ ప్రయత్నిస్తోంది. అభ్యర్థిగా దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతపేరును ఖరారు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నేతలంతా విజయం కకోసం రంగంలోకి దిగారు. ఇక కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున తమ పాలనపై వ్యతిరేకత రాలేదని నిరూపించుకునేందుకు గెలిచి తీరాల్సిన పరిస్థితిలో పడింది. ఇప్పటికే కంటోన్మెంట్ ఉపఎన్నికల్లో గెలిచారు. అందుకే జూబ్లిహిల్స్ లోనూ సానుభూతి పని చేయదని.. తమ పార్టీ పాలనను మెచ్చి తమకే ఓట్లు వేస్తారని అనుకుంటున్నారు. ఈ నియోజకవర్గంలో మజ్లిస్ కు మంచి బలం ఉంది. ఆ పార్టీ పోటీ చేస్తే ఓ రకంగా పోరు ఉటుంది. పోటీ చేయకపోతే.. ఎవరికి మద్దతు ఇస్తుందన్నదానిపై ఫలితం ఆధారపడి ఉంటుందని అంచనా వేస్తున్నారు. త్రిముఖ పోటీ జూబ్లీహిల్స్ ఉపఎన్నికలపైన ప్రధాన పార్టీలు కోటి ఆశలు పెట్టుకున్నాయి. గెలిచేది ఒక్క నియోజవర్గమైనప్పటికీ ఆ లెక్కలు అధికారపార్టీ పనితీరుకు కొలమానంగా మారబోతున్నాయనే వాదనల నేపథ్యంలో అటు అధికార పార్టీతోపాటు ఇటు సిట్టింగ్ సీటు కోసం ప్రతిపక్ష బిఆర్ఎస్, మేము కూడా తగ్గేదే లేదంటూ బిజెపిలు ఇలా త్రిముక పోరుతో జూబ్లీహిల్స్‌లో ఢీ అంటే ఢీ అంటున్నాయి. త్వరలో నోటిఫికేషన్ విడుదలకానున్న వేళ ఓటర్ల లెక్కలపై తాజాగా క్లారిటీ ఇచ్చేసింది ఎలక్షన్ కమిషన్. ఓటర్లు లెక్కలను బట్టే అభ్యర్దుల తలరాతలు మారిపోతాయి. ఇన్నాళ్లు ఊహజనిత కథనాలు, కాకిలెక్కలు ఇక చాలంటూ తాజాగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఫైనల్ లెక్కలు విడుదల చేశారు ఎలక్షన్ కమిషన్ సీఈవో సుధర్శన్ రెడ్డి.అతి త్వరలో జరగబోయే జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికకు సంబంధించిన ఫైనల్ ఓటర్ల జాబితా ప్రకారం నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 3,99,000గా ఉందని ముఖ్య ఎన్నికల అధికారి సుధర్శన్ రెడ్డి ప్రకటించారు. జూలై 1, 2025ను అర్హత తేదీగా తీసుకుని సవరించిన జాబితాలో 2,07,382 మంది పురుషులు, 1,91,593 మంది మహిళలు, 25 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారని తెలిపారు.లింగ నిష్పత్తి ప్రకారం ప్రతి వెయ్యి పురుషులకు 924 మహిళలుగా ఉండగా, ఈ జాబితాలో 6,106 మంది యువ ఓటర్లు (18?19 సంవత్సరాలు), 2,613 మంది వృద్ధులు (80 ఏళ్లుపైబడిన వారు), అలాగే 1,891 మంది వికలాంగులు ఉన్నారు. వీరిలో 519 మంది చూపు కోల్పోయిన వారు, 667 మంది కదలికల లోపం ఉన్న వారు, 311 మంది వినికిడి/మాట లోపం కలిగిన వారు ఉన్నారు. అంతేకాదు 722 మంది ఇతర కేటగిరీలకు చెందినవారు అండగా , విదేశీ ఓటర్లు 95 మంది ఉన్నారు.ఇటీవల సెప్టెంబర్ 2న విడుదలైన ప్రాథమిక జాబితాలో 3,92,669 ఓటర్లు ఉన్నారు. నిరంతర సవరణల తరువాత 6,976 మంది కొత్తగా చేర్చారు, 663 మందిని తొలగించారు. దీంతో మొత్తం సంఖ్య 3,98,982కి చేరింది. సేవా ఓటర్లను కలుపుకుని తుది సంఖ్య 3,99,000 గా తేలింది. ఓటర్ల సంఖ్య ఆధారంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉపఎన్నిక నిర్వహణకు 139 కేంద్రాల్లో 407 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.




# 8 గంటలు పడుకున్నా ఆ సమస్యలు తప్పవా?



ఎనిమిది గంటల నిద్ర వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుందని మీరు అనుకుంటున్నారా..? అదొక్కటే కాదు.. మీరు నిద్రపోయే సమయం, మేల్కొనే సమయం చాలా ముఖ్యం. నిజానికి క్రమంరహిత నిద్ర వల్ల గణనీయమైన ఆరోగ్య సమస్యలు వస్తాయి. సాధారణంగా పెద్దవాళ్ల రోజుకు 7-8 గంటలు నిద్ర పోవాలని అందరికీ తెలుసు. కానీ, మీరు అంత సేపు పడుకున్నా కూడా ఉదయం లేవగానే అలసటగా, నీరసంగా ఉంటే అది ఆశ్చర్యం కాదు. కేవలం గంటలు లెక్కపెట్టుకోవడం సరిపోదు. మీ నిద్ర క్వాలిటీ, రోజూ ఒకే టైంకి పడుకునే అలవాటు కూడా చాలా ముఖ్యం. ఉదాహరణకు.. మీరు ఒక రోజు రాత్రి 9 గంటలకు, మరో రోజు అర్ధరాత్రి 1 గంటకు పడుకుని 8 గంటల తర్వాత లేచినా సరే.. మీ ఆరోగ్యానికి కీడు జరుగుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. మన శరీరంలో సిర్కాడియన్ రిథమ్ అనే సహజ గడియారం ఉంటుంది. ఇది 24 గంటలు పనిచేస్తుంది. ఈ గడియారం మన నిద్ర, మేల్కొనే సమయాలు, హార్మోన్లు మరియు జీర్ణక్రియను కంట్రోల్ చేస్తుంది. మీరు రోజూ ఒకే టైంకి పడుకుంటే, ఈ గడియారం సరిగ్గా సెట్ అవుతుంది. అప్పుడు మీ శరీరం అంతా సవ్యంగా పనిచేస్తుంది. మీరు రోజూ వేర్వేరు సమయాల్లో నిద్రపోతే, మీ శరీరంలో ఉన్న సహజ గడియారం దెబ్బతింటుంది. ఎక్కువ గంటలు పడుకున్నా, క్రమరహిత సమయాల్లో పడుకోవడం వల్ల గాఢ నిద్ర దెబ్బతింటుంది. గాఢ నిద్రలోనే మన శరీరం రిపేర్ అవుతుంది. అందుకే నిద్ర పూర్తయినా కూడా ఫ్రెష్‌గా ఉండలేరు. నిద్ర టైం మారితే, నిద్రకు సహాయపడే మెలటోనిన్ అనే హార్మోన్ సరిగా ఉత్పత్తి కాదు. ఒత్తిడి హార్మోన్లు పెరిగి, జీవక్రియ నెమ్మదిస్తుంది. క్రమరహిత నిద్ర వల్ల ఆకలిని కంట్రోల్ చేసే హార్మోన్లు చెడిపోతాయి. దీనివల్ల తరచుగా ఆకలి వేస్తుంది. ముఖ్యంగా స్వీట్లు తినాలనిపిస్తుంది. ఎక్కువ కాలం ఇదే జరిగితే, బరువు పెరగడం, షుగర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. నిద్ర టైం స్థిరంగా లేకపోతే, బీపీ, గుండె కొట్టుకునే వేగంపై ప్రభావం పడి, గుండె జబ్బులు వచ్చే రిస్క్ పెరుగుతుంది. నిద్ర సరిగ్గా లేకపోతే చిరాకు, ఆందోళన, నిరాశ వంటివి వస్తాయి. ముఖ్యంగా ఏకాగ్రత , జ్ఞాపకశక్తి తగ్గిపోతాయి.మన ఆరోగ్యం కోసం రోగనిరోధక శక్తి చాలా ముఖ్యం. నిద్ర టైం మారితే, వ్యాధులతో పోరాడే శరీర శక్తి తగ్గిపోతుంది. తరచుగా జబ్బులు వస్తాయి. కాబట్టి మీరు నిజంగా ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండాలంటే కేవలం 8 గంటలు పడుకుంటే సరిపోదు. రోజూ ఒకే టైంకి పడుకోవడం, ఒకే టైంకి మేల్కోవడం అనే మంచి అలవాటును ఇప్పుడే మొదలు పెట్టండి.

# ఒంటరితనం చాలా డేంజరంట



ఒంటరితనం వలన శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఇది శరీరాన్ని నిరంతరం ఒత్తిడికి గురిచేసి, అనేక అనారోగ్యాలకు దారితీస్తుంది. ఒంటరితనం ఒక నిశ్శబ్ద మహమ్మారి. దీనిని గుర్తించడం, సహాయం కోరడం అనేది బలహీనత కాదు, ధైర్యం. మీ ఆరోగ్యం, ఆనందం కోసం ఇప్పుడే ఒక అడుగు వేయండి. ఒంటరితనం అనేది కేవలం ఒక భావోద్వేగం మాత్రమే కాదు, అది మీ ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీసే ఒక ప్రమాదకరమైన పరిస్థితి. ఇటీవల జరిగిన పరిశోధనలు, ఒంటరిగా ఉండటం వలన కలిగే ఆరోగ్య నష్టాలు రోజుకు 15 సిగరెట్లు తాగడం వల్ల వచ్చే నష్టం అంత ప్రమాదకరమని తేల్చాయి. ఇది దీర్ఘకాలిక వ్యాధులకు దారితీస్తుంది. మీ జీవితకాలాన్ని తగ్గిస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని, ఒంటరితనాన్ని ఎలా అధిగమించాలి, సామాజిక అనుబంధాన్ని ఎలా పెంచుకోవాలి అనే దానిపై మానసిక ఆరోగ్య నిపుణులు కీలక సలహాలు అందిస్తున్నారు. ఒంటరితనం వలన శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఇది శరీరాన్ని నిరంతరం ఒత్తిడికి గురిచేసి, అనేక అనారోగ్యాలకు దారితీస్తుంది. జ్ఞాపకశక్తి తగ్గడం ఒంటరితనం మెదడు పనితీరును ప్రభావితం చేస్తుంది. దీనివల్ల జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, అల్జీమర్స్ (మతిమరుపు) వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ: నిరంతర ఒత్తిడి కారణంగా రోగనిరోధక వ్యవస్థ బలహీనపడి, ఇన్ఫెక్షన్లు, దీర్ఘకాలిక వ్యాధులు సులభంగా సోకుతాయి. మానసిక సమస్యలు: ఒంటరితనం డిప్రెషన్ (కుంగుబాటు), ఆందోళన, ఆత్మహత్య ఆలోచనలకు దారితీస్తుంది.ఒంటరితనాన్ని అధిగమించడానికి నిపుణుల సలహాలు ఒంటరితనం ఒక ఎంపిక కాదు, అది ఒక లోతైన అనుభూతి. దీనిని అధిగమించడానికి ప్రణాళికాబద్ధమైన, నిరంతర ప్రయత్నం అవసరం.కమ్యూనిటీ కార్యాచరణలో పాల్గొనడం: ఈ పరిస్థితులు ప్రజలను కలవడానికి, కొత్త స్నేహాలను, సామాజిక పరస్పర చర్యలను పెంపొందించుకోవడానికి మంచి అవకాశాలు.ఉత్తమమైనదాన్ని ఆశించండి: ఒంటరి వ్యక్తులు తరచుగా దేనికైనా నో అనే చెబుతుంటారు. ఇందుకు బదులుగా, మీ సామాజిక సంబంధాలలో సానుకూల ఆలోచనలు, వైఖరులపై దృష్టి పెట్టడానికి ప్రయత్నించాలి. అలాగే అందరిని కలిసేందుకు ప్రయత్నించాలి.నాణ్యమైన సంబంధాలు: మీలాగే సారూప్య వైఖరులు, ఆసక్తులు, విలువలను పంచుకునే వ్యక్తులను చేరుకోండి.ఒంటరితనం ప్రభావాలను అర్థం చేసుకోండి: ఒంటరితనం శారీరకంగా, మానసికంగా పరిణామాలను కలిగిస్తుంది. ఈ లక్షణాలలో కొన్ని మిమ్మల్ని శారీరకంగా, మానసికంగా ఎలా ప్రభావితం చేస్తాయో గుర్తించడం ముఖ్యం.ప్రస్తుత సంబంధాన్ని బలోపేతం చేసుకోండి: సంబంధాలను ఏర్పరచుకోవడం ముఖ్యం, కానీ, మీ ప్రస్తుత సంబంధాలను మెరుగుపరచుకోవడం కూడా ఒంటరితనాన్ని ఎదుర్కోవడానికి గొప్ప మార్గం కావొచ్చు. మీరు కొంతకాలం క్రితం మాట్లాడిన స్నేహితుడికి లేదా కుటుంబ సభ్యుడికి కాల్ చేయడానికి ప్రయత్నించండి.

# రాత్రిపూట పెరుగు తింటున్నారా?



పెరుగు ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటున్న సంగతి తెలిసిందే. అయితే దీనిని సరైన సమయంలో, సరైన పరిమాణంలో తీసుకున్నప్పుడే దాని పూర్తి ప్రయోజనాలు లభిస్తాయి. పెరుగు తీసుకునే సమయం, పద్ధతికి సంబంధించి ఆయుర్వేదంలో కొన్ని నియమాలు ఉన్నాయి.ఆయుర్వేదం ప్రకారం పెరుగు చల్లదనం కలిగి ఉంటుంది. కాబట్టి దీనిని ఎల్లప్పుడూ మధ్యాహ్నం పూట తినడం ఉత్తమం. ఈ సమయంలో జీర్ణక్రియ బాగా జరిగి, శరీరం పెరుగులోని పోషకాలను సులభంగా గ్రహిస్తుంది. పెరుగు ప్రోబయోటిక్స్‌కు అద్భుతమైన మూలం. దీనిలోని మంచి బ్యాక్టీరియా పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మీరు వేయించిన జీలకర్రతో పెరుగు తింటే, అది జీర్ణవ్యవస్థకు మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది మలబద్ధకం లేదా అజీర్ణం వంటి కడుపు సమస్యల నుంచి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. పెరుగులో పోషకాలు అధికంగా ఉంటాయి. ఇది శరీర శక్తి స్థాయిని పెంచుతుంది. అలాగే మీకు అలసిపోయి బలహీనంగా అనిపిస్తే క్రమం తప్పకుండా పెరుగు తినడం మంచిది. ఆయుర్వేదం ప్రకారం రాత్రిపూట పెరుగు తినకూడదు. రాత్రిపూట పెరుగు తినడం వల్ల జలుబు, దగ్గు, సైనస్, కఫం పెరుగుతాయి. ఎందుకంటే పెరుగులో చల్లబరిచే గుణాలు ఉంటాయి. రాత్రిపూట శరీర ఉష్ణోగ్రత తగ్గుతుంది. ఇది ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలను చూపుతుంది. చలి రోజుల్లో, ముఖ్యంగా ఉదయం లేదా రాత్రి సమయంలో పెరుగు తినడం మానుకోవాలి. పెరుగులో వేయించిన జీలకర్ర పొడిని జోడించడం వల్ల జీర్ణక్రియకు మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. అలాగే, పెరుగులో చక్కెర లేదా ఉప్పు జోడించడం వల్ల దాని రుచి పెరగడమేకాకుండా రెట్టింపు ప్రయోజనాలను అందిస్తుంది.

# నారింజ, దానిమ్మ: ఆరోగ్యానికి మేలు చేసేది ఏది?



ప్రతి సీజన్లో లభించే అద్భుతమైన పండ్లు నారింజ, దానిమ్మ. రెండూ ఆరోగ్యకరమైనవే అయినప్పటికీ, వాటి పోషక విలువల్లో తేడా ఉంది. నారింజలో నిండిన విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచితే, దానిమ్మలో ఉన్న శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు గుండెకు రక్షణనిస్తాయి.మన రోజువారీ ఆహారంలో పండ్లను చేర్చుకోవడం ఆరోగ్యానికి చాలా ముఖ్యం. పండ్లు అవసరమైన పోషకాలతో నిండి ఉంటాయి. వీటిని తరచుగా తీసుకోవడం అనేక రోగాల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ప్రముఖ కాలానుగుణ పండ్లలో నారింజ, దానిమ్మ ముఖ్యమైనవి. నారింజ పుల్లని-తీపి రుచిని కలిగి ఉంటే, దానిమ్మ దాని తీపి రుచికి ప్రసిద్ధి చెందింది.ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ రెండు పండ్లు విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లకు అద్భుతమైన మూలాలు. ఈ రెండింటిలో ఆరోగ్యానికి ఏది ఎక్కువ ప్రయోజనకరమైనది అనే ప్రశ్న సాధారణంగా తలెత్తుతుంది. నారింజ ప్రయోజనాలు: రోగనిరోధక శక్తి నారింజ సిట్రస్ కుటుంబానికి చెందినది. ముఖ్యంగా ఇందులో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో విటమిన్ సి కీలక పాత్ర పోషిస్తుంది. ఈ విటమిన్ శరీరం జలుబు, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడతాయి. గాయాలను త్వరగా నయం చేస్తాయి.దానిమ్మ ప్రయోజనాలు: యాంటీఆక్సిడెంట్లు, గుండె ఆరోగ్యం దానిమ్మలో నారింజతో పోలిస్తే విటమిన్ సి తక్కువగా ఉంటుంది. అయినప్పటికీ, ఇది ఇతర పోషకాలు, శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. ఈ యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్ ను తటస్థీకరిస్తాయి. దీనివల్ల గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి తీవ్రమైన పరిస్థితుల ప్రమాదం తగ్గుతుంది. పరిశోధనల ప్రకారం, దానిమ్మపండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడం, రక్తపోటును తగ్గించడం, హానికరమైన కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడం ద్వారా గుండె జబ్బులను నివారించవచ్చు. యాంటీఆక్సిడెంట్లు నారింజలో కూడా ఉన్నప్పటికీ, దానిమ్మలో ఉండే స్థాయిలు ఎక్కువగా, శక్తివంతంగా పరిగణించబడతాయి. పీచు (ఫైబర్) జీర్ణక్రియ రెండు పండ్లు జీర్ణక్రియకు సహాయపడే ఆహార పీచుకు అద్భుతమైన మూలాలు. నారింజలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది డీహైడ్రేషన్ ను నివారిస్తుంది.దానిమ్మ, మరోవైపు, మలబద్ధకం, అజీర్ణాన్ని తగ్గించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. బరువు నిర్వహణ బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్న వారికి నారింజ మెరుగైన ఎంపిక. ఎందుకంటే వాటిలో కేలరీలు, చక్కెర శాతం తక్కువగా ఉంటుంది. దానిమ్మలో చక్కెర కొద్దిగా ఎక్కువగా ఉంటుంది. అయినప్పటికీ, దానిమ్మలోని పోషకాలు నిరంతర శక్తిని అందిస్తాయి. నారింజ విటమిన్ సి సమృద్ధిగా ఉండి, రోగనిరోధక శక్తి, హైడ్రేషన్ కు మద్దతు ఇస్తుంది. దానిమ్మ యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉండి, ముఖ్యంగా గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఈ రెండు పండ్లను మీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా సమతుల్య పోషకాలను పొంది, మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు.

# దానిమ్మ ఆకులు ఆహారంలో చేర్చుకుంటే..



దానిమ్మ పండు అనేక పోషకాలను నిండి ఉంది.. దీన్ని తింటే ఆరోగ్యానికి మేలు జరుగుతుందని అంటున్నారు నిపుణులు. అయితే దానిమ్మ పండుతోనే కాదు.. ఆకులు, బెరడుతోనూ అనేక వ్యాధ్యులు దూరం అవుతాయి. ఈ ఆకు పసరు వాసన వస్తుంది. ఈ ఆకును ఆయుర్వేదంలో కూడా ఎక్కువగా వాడుతుంటారు. ఆయుర్వేదంలో దానిమ్మ ఆకులకి ఎంతో ప్రాముఖ్యత ఉంది. దీన్ని కుష్టు వ్యాధి, చర్మ రోగాల నివారణ కోసం ఎక్కువగా ఉపయోగిస్తారు. రోజుకు రెండు సార్లు ఈ ఆకులలో కషాయంగా చేసుకుని తాగడం వల్ల సీజనల్ దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి కూడా ఉపశమనం లభిస్తుందని అంటున్నారు పోషకాహార నిపుణులు. నిద్రలేమి సమస్య ఉన్నవారికి దివ్య ఔషధం దానిమ్మ ఆకుల. వీటితో చేసుకున్న పేస్ట్?తో చేసిన కషాయం తాగితే సమస్య నుంచి ఉపశమనం లబిస్తుంది. దీని కోసం మూడు వంతుల నీటిలో దానిమ్మ ఆకుల పేస్ట్ కలిపి.. ఆ నీరు అర వంతు వచ్చే వరకూ మరిగించి తాగాలి. ఈ నీటిని రోజూ రాత్రి నిద్ర పోయేముందు తాగితే హాయిగా నిద్రపోతారు.గజ్జి, తామర వంటి చర్మ సమస్యలకు కూడా ఈ ఆకులు ఉపయోగకరంగా ఉంటాయి. దానిమ్మ ఆకులతో చేసిన పేస్ట్?ని గజ్జి, తామర అప్లై చేస్తే అవి త్వరగా నయం అవుతాయి. ఇవి మాత్రమే కాదు శరీరంపై పుండ్లు, గాయాలు ఉన్న కూడా ఈ పేస్ట్?ని అప్లై చేస్తే త్వరగా తగ్గుతాయి. చెవి ఇన్ఫెక్షన్, చెవి నొప్పితో బాధపడేవారికి కూడా దానిమ్మ ఆకులు మేలు చేస్తాయి. దీని కోసం దానిమ్మ ఆకుల నుంచి రసం తీసుకొని దానిలో నువ్వుల నూనె లేదా ఆవ నూనె కలపాలి. ఆ మిశ్రమాన్ని రెండు చుక్కలు రెండు చెవుల్లో వేస్తుంటే చెవి నొప్పి, ఇన్‌ఫెక్షన్లు దూరం అవుతాయి. అలాఫి నోటి సంబంధిత వ్యాధుల నుంచి కూడా ఈ ఆకులు వాడటం వల్ల ఉపశమనం లభిస్తుంది. నోటి దుర్వాసన, చిగుళ్ల సమస్య, నోటిలో పుండ్లుకి దానిమ్మ ఆకుల రసం ఉపయోగకరంగా ఉంటుంది. ఈ ఆకుల రసాన్ని నీటిలో కలిపి ఆ నీటితో పుక్కిలిస్తుండాలి. దీంతో నోటి సమస్యలన్నీ పోతాయి. ముఖంపై మొటిమలు తగ్గడానికి బెస్ట్ దానిమ్మ ఆకులు సహాయపడతాయి. ఈ ఆకుల పేస్ట్‌ను మొటిమలపై రాసుకుంటే వాటి నుంచి ఉపశమనం లబిస్తుంది. మీకు తరచుగా అజీర్ణం, మలబద్దకం, గ్యాస్, విరేచనాలు వంటి సమస్యలు వస్తే మాత్రం దానిమ్మ ఆకుల జ్యూస్ రోజుకు రెండు టి స్పూన్ల మేర తాగవచ్చు.


# బిజినెస్

## ఆర్‌బీఎల్ బ్యాంకులో ఎల్ఐసీ బీమా పాలసీలు




దేశీయ అతిపెద్ద బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎల్ఐసీ)తో బ్యాంకస్యూరెన్స్ భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ప్రైవేట్ రంగ ఆర్‌బీఎల్ బ్యాంకు మంగళవారం ప్రకటించింది. ఇరు సంస్థల మధ్య కుదిరిన ఈ ఒప్పందంతో ఆర్‌బీఎల్ బ్యాంకు కస్టమర్లు బ్యాంకు బ్రాంచ్‌లు, డిజిటల్ ఛానెళ్ల ద్వారా ఎల్ఐసీకి చెందిన అన్ని రకాల జీవిత బీమా పాలసీలను పొందడానికి వీలు కల్పిస్తుందని బ్యాంకు అధికారిక ప్రకటనలో తెలిపింది. ఈ భాగస్వామ్యం ద్వారా ఆర్‌బీఎల్ బ్యాంక్ కస్టమర్లకు టర్మ్ ప్లాన్‌లు, ఎండోమెంట్ పాలసీలు, పెన్షన్, యూనిట్-లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్‌లు అందుబాటులో ఉంటాయి. ఎల్ఐసీకి 3,600 కంటే ఎక్కువ బ్రాంచ్‌లు, కార్యాలయాలకు తోడు ఆర్‌బీఎల్ బ్యాంక్ 2,000 కంటే ఎక్కువ టచ్‌పాయింట్‌ల నెట్‌వర్క్ బలం దేశవ్యాప్తంగా జీవిత బీమా విస్తరణ సులభతరం అవుతుంది. '2047 నాటికి అందరికీ బీమా' అనే లక్ష్యాన్ని చేరుకునేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని బ్యాంకు పేర్కొంది.

## రూ. 60 వేలు కోట్లు దాటిన పండుగ సీజన్ అమ్మకాలు



ఈ ఏడాది పండుగ సీజన్‌కు భారీగా అమ్మకాలు జరుగుతున్నాయి. కేంద్రం ప్రకటించిన జీఎస్టీ సంస్కరణలతో అనేక నిత్యావసర వస్తువులపై ధరలు తగ్గడం, డిస్కౌంట్లు, క్విక్ డెలివరీలలో పెరుగుదల ఈ ఏడాది పండుగ సీజన్ అమ్మకాలను పెంచాయి.దీంతో మొదటి వారంలోనే అమ్మకాల విలువ దాదాపు రూ. 60,000 కోట్లకు చేరుకున్నాయి. ప్రముఖ మార్కెట్ ఇంటెలిజెన్స్ సంస్థ డాటమ్ ఇంటెలిజెన్స్ నివేదిక ప్రకారం, ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు రూ. 60,700 కోట్ల ఆదాయాన్ని ఆర్జించాయి. ఇది గతేడాదితో పోలిస్తే 29 శాతం అధికం. మొత్తం ఈ ఏడాది పండుగ సీజన్ అమ్మకాలు 27 శాతం ఎక్కువగా రూ. 1.2 లక్షల కోట్లు దాటుతుందని అంచనా. అంతకుముందు, రెడ్‌సీర్ దీపావళికి ముందు 30-35 రోజుల్లో ఈ-కామర్స్ అమ్మకాలు రూ. 1.15 లక్షల కోట్ల ఆదాయాన్ని సాధిస్తాయని అంచనా వేసింది. ఇది గతేడాదితో పోలిస్తే 20-25 శాతం ఎక్కువగా ఉంటుందని తెలిపింది. సెప్టెంబర్‌లో ప్రకటించిన జీఎస్టీ రేట్ల కోత, అనేక పెద్ద గృహోపకరణాలు, సాధారణ వస్తువులు, దుస్తులపై పన్నులను తగ్గించడం, అనేక ఉత్పత్తులు రిటైల్ మార్కెట్లో 6-8 శాతం చౌకగా మారడం ద్వారా అమ్మకాలకు ఊతమిచ్చాయని డాటమ్ ఇంటెలిజెన్స్ అభిప్రాయపడింది. వీటికి తోడు ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, మీషో వంటి ఈ-కామర్స్ కంపెనీలు గత వారమే సేల్స్‌ను ప్రారంభించాయి. డేటా ప్రకారం, మొబైల్స్ అత్యధిక ఆదాయాన్ని (42 శాతం వాటా) ఇస్తూ అగ్రస్థానంలో నిలిచాయి. క్విక్ కామర్స్ వ్యాపారాలు వేగంగా విస్తరించడంతో కిరాణా సరుకులు(44 శాతం) వేగంగా పెరుగుతున్నాయి.

# ఎస్‌బీఐ కార్డ్ కొత్త ఛార్జీలు..

# రూ.1000 దాటితే బాదుడే

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ ఎస్‌బీఐ కార్డ్ కీలక ప్రకటన చేసింది. క్రెడిట్ కార్డు యూజర్లకు షాకిచ్చింది. రుసుములు పెంచుతున్నట్లు తెలిపింది. ఫీ స్ట్రక్చర్, ఇతర ఛార్జీలను సవరించినట్లు నవంబర్ 1, 2025 నుంచి అమలులోకి తీసుకొస్తున్నట్లు ఎస్‌బీఐ కార్డ్ తెలిపింది. ఎడ్యుకేషన్ సంబంధిత పేమెంట్లు, వాలెట్ లోడింగ్ వంటి ఎంపిక చేసిన ట్రాన్సాక్షన్లకు ఈ కొత్త ఛార్జీలు వర్తిస్తాయని వెల్లడించింది. ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు యూజర్లు తప్పనిసరిగా కొత్త ఛార్జీల వివరాలు తెలుసుకోవాల్సి ఉంటుంది. ఎలాంటి అవాంఛిత అదనపు ఛార్జీలను తప్పించుకునేందుకు ఫీ స్ట్రక్చర్ కచ్చితంగా తెలుసుకోవాలి. క్రెడ్, చెక్, మొబి క్విక్ వంటి థర్డ్ పార్టీ యాప్స్ ద్వారా చేసే ఎడ్యుకేషన్ సంబంధిత పేమెంట్లపై కొత్త ఛార్జీలు వర్తిస్తాయి. ట్రాన్సాక్షన్ అమౌంట్‌లో 1 శాతం ఫీ ఉంటుందని ఎస్‌బీఐ కార్డ్ తెలిపింది. అయితే నేరుగా స్కూల్స్, కాలేజీలు, యూనివర్సిటీలకు నేరుగా పీఓఎస్ ద్వారా పేమెంట్లు చేస్తే ఎలాంటి ఛార్జీలు ఉండవని తెలిపింది. వాలెట్ లోడింగ్ చేసేవారికి షాక్. రూ.1000 దాటి వాలెట్ లోడింగ్ ట్రాన్సాక్షన్లు చేస్తే 1 శాతం ట్రాన్సాక్షన్ అమౌంట్ ఛార్జీ పడుతుంది. ఎంపిక చేసిన మెర్చంట్ కోడ్స్ పరిధిలోని ట్రాన్సాక్షన్లకు కొత్త ఛార్జీలు వర్తిస్తాయని ఎస్‌బీఐ కార్డ్ తెలిపింది. థర్డ్ పార్టీ మెర్చంట్స్‌కు చెందిన ఎడ్యుకేషన్ పేమెంట్ల ఛార్జీలను మెర్చంట్ కేటగిరీ కోడ్ ఎంసీసీ 8211,




8220, 8241, 8244, 8249, 8299గా తెలిపింది. క్యాష్ పేమెంట్స్, చెక్ పేమెంట్స్, కార్డ్ రీప్లేస్మెంట్, లేట్ పేమెంట్ వంటి వివిధ సేవలకు ఫీ, ఛార్జీలు వసూలు చేస్తోంది ఎస్‌బీఐ కార్డ్. అయితే, ఆయా ట్రాన్సాక్షన్ల ఛార్జీలను ప్రస్తుతానికి మార్చలేదు. ప్రస్తుతానికి క్యాష్ పేమెంట్ ఫీ రూ.250గా ఉంది. అలాగే పేమెంట్ ఆలస్యమైతే 2 శాతం ఛార్జీలు పడతాయి. కనీసం రూ.500 ఉంటుంది. చెక్ పేమెంట్ ఛార్జీలు రూ.200గా ఉంటాయి.

## సెప్టెంబర్‌లో 15 శాతం తగ్గిన ఆటో మొబైల్ సేల్స్



సెప్టెంబర్‌లో రిటైల్ ఆటోమొబైల్ సేల్స్ దాదాపు 13శాతం పడిపోయాయి. పండుగ సీజన్‌కు ముందు నెలాఖరు నాటికి డిమాండ్ మొదలైంది. దాంతో ఆటో కంపెనీలకు ఊరట కలుగడంతో పాటు అక్టోబర్‌పై ఆశలను రేకెత్తించింది.వాహన్ పోర్టల్ డేటా ప్రకారం.. మంగళవారం మధ్యాహ్నం 2 గంటల నాటికి మొత్తం 1.51 మిలియన్ వాహనాలు నమోదయ్యాయి. గత సంవత్సరం ఇదే సమయంలో 1.74 మిలియన్ యూనిట్లతో పోలిస్తే ఇది 13.28 శాతం తగ్గింది. ఈ గణాంకాలు రిజిస్ట్రేషన్స్ మాత్రమే ప్రతిబింబిస్తాయని.. పూర్తి డెలివరీల వివరాలు కొద్దిరోజుల తర్వాత మాత్రమే తెలుస్తుందని ఆటో పరిశ్రమ నిపుణులు తెలిపారు. సెప్టెంబర్ తొలి మూడువారాల్లో కొనుగోళు మందగించాయి. పండుగ ఆఫర్లు, జీఎస్టీ రేట్లలో మార్పుల్లో స్పష్టత కోసం కొనుగోలుదారులు వాహనాలను కొనుగోలు చేయకుండా నిరీక్షించినట్లుగా పరిశ్రమ వర్గాలు తెలిపాయి. అదే సమయంలో పితృపక్షాలు సైతం షాపింగ్‌ను ప్రభావితం చేసిందని మార్కెట్ వర్గాలు తెలిపాయి. సెప్టెంబర్ 22న నవరాత్రుల ప్రారంభం నుంచే మార్కెట్‌లో సందడి కనిపించిందని.. జీఎస్టీ సంస్కరణలతో ధరలు సైతం తగ్గడంతో షోరూమ్స్ సందడిగా కనిపించినట్లు మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి. ముఖ్యంగా ప్యాసింజర్ కార్లు, ద్విచక్ర వాహనాల విభాగాల షోరూమ్‌ల్లో కస్టమర్ల రద్దీ, బుకింగ్‌లు, ఎక్వైరీలు పెరిగాయి. దేశంలో అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి సెప్టెంబర్ 22 నుంచి 25 మధ్య కేవలం నాలుగు రోజుల్లో 75వేల వాహనాలను విక్రయించింది.

## వడ్డీరేట్లపై ఆర్‌బీఐ కీలక ప్రకటన.. లోన్లు కట్టే వారికి నో రిలీఫ్



వడ్డీ రేట్లపై ఆర్‌బీఐ కీలక ప్రకటన చేసింది. మార్కెట్ వర్గాల అంచనాల మేరకు ఈసారి రెపోరేటును స్థిరంగా ఉంచింది. సెప్టెంబర్ 29న ప్రారంభమైన మానిటరీ పాలసీ కమిటీ సమావేశం.. అక్టోబర్ 1న ముగియగా.. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ప్రకటించారు. వడ్డీరేట్లను వరుసగా రెండోసారి 5.5 వద్దే ఉంచుతున్నట్లు వెల్లడించారు.ఈ ఏడాది తొలి అర్ధభాగంలో ఫిబ్రవరి, ఏప్రిల్, జూన్ నెలల్లో వడ్డీరేట్లను 100 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. ఆగస్టులో వడ్డీరేట్లను స్థిరంగా ఉంచింది. ఆగస్టు నెలలో దేశ వార్షిక ద్రవ్యోల్బణం 2.07 శాతానికి పెరిగిందని, ఆహారం ధరలు పెరగడమే ఇందుకు కారణమని సంజయ్ మల్హోత్రా చెప్పారు. ఆహార ధరలు తగ్గడం, పన్ను రేటు కోతలు కారణంగా ద్రవ్యోల్బణం అంచనాలు మరింత సానుకూలంగా మారాయని ఎంపిసి గమనించిందని గవర్నర్ సంజయ్ మల్హోత్రా తన ప్రకటనలో తెలిపారు. ఇదిలా ఉండగా.. 2026-27 ఆర్థిక సంవత్సరంలో సీపీఐ (కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్) ఆధారిత ద్రవ్యోల్బణం 4 లేదా అంతకంటే తక్కువ శాతంలో ఉండే అవకాశాలు ఉన్నట్లు ఎస్‌బిఐ అంచనా వేసింది. జీఎస్టీ తగ్గించడంతో అక్టోబర్ లో మరింత తగ్గే అవకాశాలున్నట్లు భావించింది. దీనివల్ల ఆర్బీఐ వడ్డీరేటును మరో 25 బేసిస్ పాయింట్లు తగ్గించే ఆస్కారం ఉందని అంచనా వేయగా.. ఎస్‌బిఐ అంచనాలకు భిన్నంగా ఆర్‌బిఐ రెపోరేటును యథాతథంగా ఉంచింది. రెపోరేటు తగ్గితే లోన్ ఈఎంఐ తగ్గుతుందని ఎదురుచూసిన వారికి నిరాశ ఎదురైంది.

# చరిత్ర సృష్టించిన అభిషేక్ శర్మ..

# సరికొత్త ప్రపంచ రికార్డు



టీమిండియా నయా విధ్వంసకర వీరుడు అభిషేక్ శర్మ చరిత్ర సృష్టించాడు. ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ చరిత్రలో అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన బ్యాటర్‌గా సరికొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ఆసియా కప్ 2025లో అదిరిపోయే ప్రదర్శనల తర్వాత అభిషేక్ నంబర్ స్థానాన్ని సుస్థిరం చేసుకోవడంతో పాటు రేటింగ్ పాయింట్లను గణనీయంగా పెంచుకున్నాడు. ఇవాళ (అక్టోబర్ 1) విడుదల చేసిన టీ20 ర్యాంకింగ్స్‌లో అభిషేక్ రేటింగ్ పాయింట్లు 931కు చేరుకున్నాయి. ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ చరిత్రలో ఇప్పటివరకు ఎవరికీ ఇన్ని రేటింగ్ పాయింట్లు లేవు. గతంలో ఈ రికార్డు ఇంగ్లండ్ ఆటగాడు డేవిడ్ మలాన్ పేరిట ఉండేది. మలాన్ తన కెరీర్‌లో అత్యుత్తమంగా 919 రేటింగ్ పాయింట్లు సాధించాడు. భారత్ తరఫున అభిషేక్‌కు ముందు అత్యధిక రేటింగ్ పాయింట్లను సూర్యకుమార్ యాదవ్ సాధించాడు. స్కై తన కెరీర్‌లో అత్యుత్తమంగా 912 రేటింగ్ పాయింట్లు సాధించాడు. స్కై తర్వాతి స్థానంలో విరాట్ కోహ్లి ఉన్నాడు. విరాట్ తన కెరీర్‌లో అత్యుత్తమంగా 909 రేటింగ్ పాయింట్లు సాధించాడు.

**అత్యధిక ఐసీసీ రేటింగ్ పాయింట్లు సాధించిన టీ20 బ్యాటర్లు (టాప్-5)**

అభిషేక్ శర్మ- 931
డేవిడ్ మలాన్- 919
సూర్యకుమార్ యాదవ్- 912
విరాట్ కోహ్లి- 909
ఆరోన్ ఫించ్- 904

కాగా, తాజాగా ముగిసిన ఆసియా కప్‌లో అభిషేక్ శర్మ అత్యుత్తమ ప్రదర్శనలతో చెలరేగాడు. ఈ టోర్నీలో 7 మ్యాచ్‌లు ఆడి 200 స్ట్రయిక్‌రేట్‌తో 44.86 సగటున 314 పరుగులు చేశాడు. ఇందులో మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

# వైభవ్, వేదాంత్ శతకాలు..

# టీమిండియా భారీ స్కోర్

ఆస్ట్రేలియా పర్యటనలో భారత యువ జట్టు (అండర్-19) దుమ్మురేపుతుంది. తొలుత వన్డే సిరీస్‌ను క్లీన్ చేసిన భారత్.. రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను ఘనంగా ప్రారంభించింది. బ్రిస్బేన్ వేదికగా జరుగుతున్న తొలి టెస్ట్‌లో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 428 పరుగుల భారీ స్కోర్ చేసింది.ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ (86 బంతుల్లో 113బీ 9 ఫోర్లు, 8 సిక్సర్లు), మిడిలార్డర్ బ్యాటర్ వేదాంత్ త్రివేది (192 బంతుల్లో 140బీ 19 ఫోర్లు) శతకాలతో కదంతొక్కారు. ఖిలన్ పటేల్ (49) రాణించాడు. ఆయుశ్ మాత్రే (21), అభిగ్యాన్ కుందు (26), రాహుల్ కుమార్ (23) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. ఆసీస్ బౌలర్లలో కెప్టెన్ విల్ మలాజ్‌చుక్, హేడెన్ స్కిల్లర్ తలో 3 వికెట్లు తీయగా.. ఆర్యన్ శర్మ 2, థామస్ ప్యాడింగ్టన్ ఓ వికెట్ దక్కించుకున్నాడు. అంతకుముందు భారత బౌలర్లు చెలరేగడంతో ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 243 పరుగలకు ఆలౌటైంది. పేసర్ దీపేశ్ దేవేంద్రన్ (16.2-6-45-5) ఐదు వికెట్ల ప్రదర్శనతో ఆసీస్ పతనాన్ని శాశించాడు. మరో పేసర్ కిషన్ కుమార్ (16-4-48-3) కూడా సత్తా చాటాడు. అన్మోల్జీత్ సింగ్, ఖిలన్ పటేల్ తలో వికెట్ తీశారు. ఆసీస్ ఇన్నింగ్స్‌లో వన్ డౌన్ బ్యాటర్ స్టీవెన్ హొగన్ (246 బంతుల్లో 92) ఒక్కడే రాణించాడు. భారత్‌కు 185 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. ప్రస్తుతం ఆట రెండో రోజు మూడో సెషన్ నడుస్తుంది.



# స్పోర్ట్స్

## ఐసీసీ వుమెన్స్ వరల్డ్ కప్.. భారత్-శ్రీలంక మ్యాచ్‌కు రికార్డు స్థాయిలో ప్రేక్షకులు..!



ఐసీసీ వన్డే వుమెన్స్ వరల్డ్ కప్‌కు భారత్-శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్నాయి. భారత్-శ్రీలంక మధ్య మంగళవారం తొలి మ్యాచ్ జరిగింది. ఈ ప్రారంభ మ్యాచ్‌ను చూసేందుకు దాదాపు 23వేల మంది ప్రేక్షకులు స్టేడియానికి వచ్చారు. ఇది ఐసీసీ మహిళల టోర్నమెంట్ గ్రూప్ దశ మ్యాచ్‌లో రికార్డు కావడం విశేషం. మంగళవారం జరిగిన మ్యాచ్‌ను 22,843 మంది ప్రేక్షకులు ప్రత్యక్షంగా వీక్షించారు. గతేడాది దుబాయిలో జరిగిన వుమెన్స్ టీ20 ప్రపంచకప్‌లో భారత్-పాకిస్తాన్ మధ్య జరిగిన మ్యాచ్‌కు 15,935 మంది ప్రేక్షకులు హాజరయ్యారు. తాజాగా ఐసీసీ వుమెన్స్ ప్రపంచ కప్ ప్రారంభ మ్యాచ్ 22,843 మంది హాజరయ్యారని.. ఇది ఐసీసీ వుమెన్స్ టోర్నమెంట్‌లో గ్రూప్ దశ మ్యాచ్‌లో రికార్డని ఐసీసీ ఒక ప్రకటనలో పేర్కొంది. తొలి మ్యాచ్‌లో భారత జట్టు శ్రీలంకపై 59 పరుగుల తేడాతో గెలిచి ఈ టోర్నీ గ్రాండ్‌గా ప్రారంభించింది. దీప్తి శర్మ ఆల్ రౌండ్ ప్రదర్శనతో భారత మహిళా జట్టు వన్డే ప్రపంచ కప్ తొలి మ్యాచ్‌లో డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో శ్రీలంకను 59 పరుగుల తేడాతో ఓడించింది. దీప్తి, అమంజోత్ కౌర్ అర్ధ సెంచరీలతో కదం తొక్కారు. దాంతో తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు 47 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 269 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన శ్రీలంక 45.4 ఓవర్లలో 211 పరుగులకు ఆలౌట్ అయింది. దీప్తి బ్యాట్‌తో పాటు బంతితో అద్భుతంగా రాణించింది. మూడు వికెట్లు పడగొట్టింది. శ్రీలంక తరఫున 43 పరుగులతో చమరి అటపట్టు టాప్ స్కోరర్‌గా నిలిచింది. నీలాక్షి డిసిల్వా 35, హర్షిత సమరవిక్రమ 29, అచ్చిని కులసూర్య 17 పరుగులు చేశారు. దీప్తి మూడు వికెట్ల పడగొట్టగా.. స్నేహ రాణా, శ్రీ చరణి చెరో రెండు వికెట్లు తీశారు. క్రాంతి గౌడ్, అమంజోత్ కౌర్, ప్రతీకా రావల్‌కు చెరో వికెట్ దక్కింది.



# థియేటర్‌లో ఆదరణ లేదు.. ఓటీటీలో మాత్రం ఘాటికి మంచి రెస్పాన్స్ !

సీనియర్ నటి అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ మూవీ 'ఘాటి' రీసెంట్‌గా అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్‌కు వచ్చింది. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి రూపొందించిన ఈ యాక్షన్ డ్రామా సినిమాపై విడుదలకు ముందు భారీ అంచనాలు ఏర్పడినప్పటికీ, విడుదల తర్వాత మాత్రం ప్రేక్షకుల్లో మిక్స్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో అనుష్క శెట్టి ఓ పవర్‌ఫుల్ పాత్రలో కనిపించారు. ఆమె ఎమోషనల్ సీన్స్‌లో చూపిన నటనకు ప్రేక్షకుల నుంచి ప్రశంసలు అందుతున్నాయి. ముఖ్యంగా ఒక పూజా సీన్ ఆమె కెరీర్‌లో హైలైట్‌గా నిలిచిందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. మరికొందరు ఆమె పెర్ఫార్మెన్స్‌ను "సలార్", "కేజీఎఫ్" లెవెల్‌కి పోల్చుతూ ప్రశంసించారు. అయితే అనుష్క నటన ఎంతగానో మెప్పించినా, సినిమా కథ, స్క్రీన్‌ప్లే మాత్రం ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోలేకపోయాయి. పేసింగ్ నెమ్మదిగా ఉందని,ఇంటర్వెల్ వరకూ కథ సాగదీసినట్టుంది అని, కొన్ని యాక్షన్ సీన్స్ పండించలేకపోయాని చెప్పుకొస్తున్నారు. సినిమాలో కూడా కొత్తదనం లేదని, స్లోగా కథ నడిచినట్టు అనిపించిందని ప్రేక్షకుల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని సీన్లు రిపిటేటివ్‌గా అనిపించాయని కూడా విమర్శలు వచ్చాయి. కొన్నిచోట్ల విజువల్స్ ఆకట్టుకున్నటికీ, పూర్తిగా ప్రభావితం చేయలేకపోయాయి. బీజీఎం కొన్ని సీన్లలో బాగున్నా, ఎమోషనల్ కంటెంట్‌ను బలంగా తీసుకురాలేదన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. మొత్తంగా సినిమా థియేటర్స్‌లో అంతగా అలరించలేకపోయింది. సెప్టెంబర్ 26 నుండి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతున్న ఘాటి నంబర్ వన్ ట్రెండింగ్ లో దూసుకుపోతున్నట్టుగా తెలుస్తుంది. 40 కోట్ల బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మించారు. క్రిష్-అనుష్క కాంబినేషన్‌లో వచ్చిన సినిమా కాబట్టి హోప్స్ భారీగానే పెట్టుకున్నారు. కాని మూవీ చూశాక ప్రేక్షకులు అంతగా సంతృప్తి చెందలేదు.



# ఆమె లేకపోతే ఇదంతా నా వల్ల అయ్యేదే కాదు : హీరో అజిత్

కోలీవుడ్‌లో నటుడు అజిత్ రూటే సపరేట్ అని చాలాసార్లు చెప్పుకున్నాం. ఆయన లోకమే వేరు. అజిత్ ది చాలా క్రియేటివ్ మైండ్. మొదటి నుంచి నటనపై దష్టి సారించి అగ్ర కథానాయకుడిగా ఎదిగారు. ఆ మధ్య ఒక ప్రముఖ విశ్వవిద్యాలయం విద్యార్థులకు హెలీకాప్టర్ టెస్ట్ పైలెట్ గానూ,ఎడ్వైజర్ గానూ వ్యవహరించారు. ఆ తరువాత గన్ షూటింగ్ పోటీల్లోనూ పాల్గొన్నారు. ఆ తరువాత బైక్ రేసుల్లోనూ పాల్గొన్నారు. ఇటీవల అంతర్జాతీయ స్థాయి కారు రేసుల్లోను పొల్గొంటూ పతకాలను సాధిస్తున్నారు. అజిత్ కుమార్ రేసింగ్ పేరుతో సొంతంగా పందెం పోటీలు సంస్థను ప్రారంభించారు. అలా తన రేస్ టీమ్‌తో ఇప్పటికే దుబాయి, బెల్జియం వంటి దేశాల్లో కార్ రేస్సుల్లో పోటీ చేసి తృతీయ స్థాయి పతకాలను గెలిచారు. తాజాగా శని, ఆదివారాల్లో స్పెయిన్‌లో జరిగిన కార్ రేస్సుల్లో పాల్గొని మరోసారి కాంస్య పతాకాన్ని గెలిచారు. కాగా ఈయన తాజాగా కథానాయకుడిగా నటించిన గుడ్ బ్యాడ్ అగ్లీ చిత్రం మంచి విజయాన్ని సాధించింది. దీంతో త్వరలో కొత్త చిత్రానికి రెడీ అవుతున్నారు. ఇది అజిత్ నటించే 64వ చిత్రం అవుతుంది. ఈ సందర్భంగా అజిత్ ఒక భేటీలో పేర్కొంటూ తన తదుపరి కార్ రేస్ పోటిలో ఇండియన్ సినిమాను ప్రమోట్ చేయనున్నారని తెలిపారు. అలా తన కారుపై ఇండియా సినిమా లోగో ను పొందుపరచనున్నట్లు చెప్పారు. తన భార్య శాలిని గురించి పేర్కొంటూ ఆమె ఎన్నో బాధ్యతలను నిర్వహిస్తోందని చెప్పారు. ఆమె సహకారం లేకపోతే ఇదంతా చేయడం తన వల్ల అయ్యేది కాదన్నారు. తాను లేనప్పుడు ఇల్లు, పిల్లల బాధ్యతలు తానే చూసుకుంటోందని చెప్పారు. తాను పిల్లల్ని చూడడం కూడా అరుదైపోయిందన్నారు. మీరు ఇష్టమైనది చేయాలనుకుంటే కొన్ని సమయాల్లో కొన్ని త్యాగం చేయక తప్పదన్నారు. తాను కొడుకు ఆద్విక్ కూడా బైక్ రేసీలంటే ఇష్టమే నన్నారు. తన గో కార్డింగ్ ప్రారంభించారని, అయితే అందులో ఇంకా పూర్తి శ్రద్ధ పెట్టలేదని పేర్కొన్నారు. సినిమా అయినా, రేసులు అయినా తన భావాలను పిల్లలపై బలవంతంగా రుద్దనన్నారు. వారు ఏం చేయాలనుకుంటారో అందుకు తన మద్దతు ఉంటుందని అజిత్ స్పష్టం చేశారు.




# విష్ణు విశాల్ నుంచి మరో క్రేజీ థ్రిల్లర్.. 'ఆర్యన్' టీజర్ విడుదల

ప్రముఖ తమిళ నటుడు విష్ణు విశాల్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ చిత్రం 'ఆర్యన్'. ప్రవీణ్ కె దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందుతున్న ఈ సినిమా టీజర్‌ను మంగళవారం విడుదల చేశారు. 'ఆర్యన్' టీజర్.. ఒక హత్య కేసు దర్యాప్తు నేపథ్యంలో మొదలయ్యే డార్క్ ఇంటెన్స్ ప్రపంచాన్ని పరిచయం చేస్తూ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. విష్ణు విశాల్ ఇందులో శక్తివంతమైన పోలీస్ అధికారి పాత్రలో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఆయన గతంలో నటించిన సంచలన థ్రిల్లర్ 'రాట్ససన్' తర్వాత మరోసారి పవర్‌ఫుల్ పోలీస్‌గా కనిపించనుండటంతో ఈ సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. విష్ణు విశాల్‌తో పాటు సెల్వరాఘవన్, శ్రద్ధా శ్రీనాథ్, మానస చౌదరి తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు జిబ్రాన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని శుభ్ర, ఆర్యన్ రమేష్, విష్ణు విశాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# మన శంకరవరప్రసాద్ గారు: శశిరేఖ అందాన్ని చూశారా?

మెగాస్టార్ చిరంజీవి కొణిదెల హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ మన శంకరవరప్రసాద్‌గారు సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో నయనతార కథానాయికగా నటిస్తోంది. ఈ మధ్యే చిరు-నయనతార కాంబినేషన్‌లో ఓ సాంగ్ షూటింగ్ కూడా పూర్తయింది. తాజాగా ఈ మూవీ నుంచి నయనతార ఫస్ట్‌లుక్ రిలీజ్ చేశారు. ఆమె పాత్ర పేరును శశిరేఖగా పరిచయం చేశారు.

పసుపురంగు చీరలో, కొప్పున పూలెట్టుకుని, చేతిలో ఓ గొడుగు పట్టుకుని ముసిముసి నవ్వులు నవ్వుతోంది నయన్. రేపు (అక్టోబర్ 2న) దసరా కానుకగా ఓ సర్‌ప్రైజ్ ఉంటుందన్నారు. అంటే మూవీ నుంచి ఏదైనా గ్లింప్స్ విడుదల చేసే అవకాశం ఉండొచ్చన్నమాట! ఇక ఈ చిత్రాన్ని అర్చన సమర్పణలో సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. ఈ చిత్రం 2026 సంక్రాంతికి విడుదలవుతోంది.






# ధనుష్ 'తేరే ఇష్క్ మే' టీజర్ విడుదల

తనకు బాలీవుడ్‌లో రాన్‌జానా వంటి సూపర్ హిట్‌ని అందించిన దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్‌తో ధనుష్ ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. 'తేరే ఇష్క్ మే' అంటూ రాబోతున్న ఈ సినిమాలో ధనుష్ ఎయిర్‌ఫోర్స్ అధికారిగా కనిపించబోతున్నాడు. ఈ సినిమాలో కృతి సనన్ కథానాయికగా నటించబోతుండగా.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రం హిందీతో పాటు తమిళంలో నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ టీజర్ చూస్తుంటే.. ధనుష్ ప్రేమలో మోసపోయిన వ్యక్తిగా కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. నా తండ్రిని దహనం చేయడానికి బనారస్ (కాశీ) వెళ్లాను. అప్పుడే నీకోసం కొంత పవిత్ర గంగాజలం తేవాలి అనుకున్నాను. నువ్వు కోత్త జీవితం ప్రారంభించబోతున్నావు కదా. కనీసం నీ పాత పాపలను కడుక్కో. అంటూ కృతితో ధనుష్ చెప్పే డైలాగ్ టీజర్‌కే హైలైట్‌గా నిలిచింది. ఈ సినిమాకు హిమాన్షు శర్మ, నీరజ్ యాదవ్ కథను అందిస్తుండగా.. ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వం వహిస్తున్నాడు. భుషణ్ కుమార్, కృష్ణ కుమార్, ఆనంద్ ఎల్ రాయ్, హిమాన్షు శర్మ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,